# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam | Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa

హైదరాబాద్
సోమవారం
28-10-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 308
పేజీలు : 8




## స్కామ్‌లపై అవగాహన అవసరం..

ఆలోచించండి, చర్య తీసుకోండి

నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్ 1930

డిజిటల్ అరెస్ట్‌పై చర్యలు తీసుకుంటున్నాం

మన్ కీ బాత్ ప్రధాని ప్రజలకు కీలక సూచనలు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27 :** పెరుగుతున్న 'డిజిటల్ అరెస్ట్' కేసులపై ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆందోళన వ్యక్తం మిగతా 2లో...

## రాష్ట్రంలో మహిళలు సురక్షితంగా లేరు



బంగ్లాదేశ్ చొరబాట్లు ఆగినప్పుడే బెంగాల్లో శాంతి

అక్రమ వలసలు ఆగాలంటే బీజేపీ రావాలి

బెంగాల్ పర్యటనలో అమిత్ షా

**కోల్‌కతా, అక్టోబర్ 27 :** పశ్చిమ బెంగాల్లో మహిళలు సురక్షితంగా లేరనేందుకు సందేశ్‌ఖలీలో మహిళలలపై జరిగిన దాడి, ఆర్జి కర్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య ఘటనలు నిదర్శనమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో మిగతా 2లో...

## ప్రతీకార దాడులు



ఇరాన్ సత్తాను ఇజ్రాయెల్‌కు చూపించాలి

సుప్రీం లీడర్ ఖమేనీ

**దుబాయ్, అక్టోబర్ 27 :** ఇరాన్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు మొదలుపెట్టిన ఇజ్రాయెల్.. వందల సంఖ్యలో బాంబులు, క్షిపణులతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. వీటిపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ స్పందిస్తూ.. ఇరాన్ సత్తాను ఇజ్రాయెల్‌కు చూపించాలని, ఇందుకు ఎలా స్పందించాలనే విషయాన్ని అధికారులే నిర్ణయిస్తారని చెప్పినట్లు అక్కడి మీడియా వెల్లడించింది. 'ఇరాన్ సత్తాను ఇజ్రాయెల్‌కు మిగతా 2లో...



## సదర్ అంటే యాదవుల ఖదర్..

సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలి

నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిది

యాదవ సోదరులకు రాజ్యసభలో ప్రాతినిధ్యం కల్పించాం

నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణం

ఇక నుండి ఏటా అధికారికంగా సదర్ సమ్మేళనం

కురుక్షేత్రంలో అధర్మం ఓడింది.. ధర్మం గెలిచింది..

యాదవ సోదరులారా ధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఓడిద్దాం..

సదర్ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

# జన్వాడ ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ

**ఆతిథ్యం ఇచ్చిన కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల**



ఏ1గా ఫామ్‌హౌస్ సూపర్‌వైజర్ కార్తిక్, ఏ2గా రాజ్ పాకాల

పరారీలో రాజ్ పాకాల



ఫామ్‌హౌస్ ఘటనపై కేసీఆర్ ఫైర్..

తక్షణమే సోదాలు ఆపేయండి..

డీజీపీ జితేందర్‌కు మాజీ సీఎం ఫోన్

ఫామ్‌హౌస్ వేదుకగా డ్రగ్స్ దందా.. క్యాసినో గేమ్స్

డయల్ 100కి స్థానికుల ఫిర్యాదు

అర్ధరాత్రి ఎస్ఓటీ పోలీసుల దాడులు

గేమింగ్ కాయిన్స్, విదేశీ మద్యం, మాదక ద్రవ్యాలు స్వాధీనం

డ్రగ్స్ పరీక్షల్లో ఒకరికి పాజిటివ్..ఇద్దరిపై కేసు నామోదు

వివరాలు 2లో....



## బస్సు యజమానులుగా డ్వాక్రా మహిళలు

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యం: భట్టి

ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో మహిళలకు ప్రత్యేకంగా ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటు

మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి అద్దె బస్సుల సరఫరా

మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి రూ.400 కోట్లు చెల్లింపు

ఖమ్మం, సమీకృత జిల్లా కలెక్టరేట్ బస్ స్టాప్ షెల్టర్, స్త్రీ టి స్టాల్, లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

వివరాలు 7లో



## కన్న కళలు మంటల్లో దగ్ధం

భారీ అగ్ని ప్రమాదం

7

10 గంటలైనా ఆరని మంటలు, మూడు బట్టల షాపులు పూర్తిగా దగ్ధం

విజయ షాపింగ్ మాల్, శ్రీలక్ష్మి షాపింగ్ మాల్, ఎస్ఆర్ బ్రదర్స్

ఎగిసిపడ్డ మంటలు 10 కోట్ల రూపాయల ఆస్తి నష్టం

మంటలు ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించిన పోలీసు యంత్రాంగం

10 గంటలు శ్రమిస్తే తప్పా ఆరని మంటలు

## సుద్దపూస.. ఇప్పుడేమంటాడో..

బావమరిది ఫామ్‌హౌస్‌లోనే రేవ్ పార్టీలు నిర్వహిస్తారా?

డ్రగ్స్ తీసుకొని దొరికినా కేటీఆర్ బుకాయిస్తాడేమో

కేటీఆర్‌పై కేంద్ర మంత్రి హాట్ కామెంట్స్..

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమగ్ర విచారణ జరపాలి

రేవ్‌పార్టీలో పాల్గొన్న బడానేతలను అరెస్ట్ చేయాలి: ఎంపీల డిమాండ్

2



## ఎవరికీ భయపడేది లేదు

ఆ ఐదుగురు నేతల బాటలో నడుస్తాం

నటుడు విజయ్ టీవీకే పార్టీ తొలిసభ.. లక్షల్లో తరలివచ్చిన జనం

నాకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు కానీ..

తొలి సభలో ప్రసంగించిన విజయ్



**చెన్నై, అక్టోబర్ 27 :** 'నాకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు. కానీ, నేను పాలిటిక్స్ విషయంలో భయపడడం లేదు' అని నటుడు విజయ్ అన్నారు. టీవీకే పార్టీ తొలి రాష్ట్ర సభలో ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రసింగించారు. తొలిసభలోనే జాతి నిర్మాతలు బీఆర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, కామ రాజ్, వేలు నాచియార్, అంజలై అమ్మాళ్అడుగు జాడల్లో తమిళిగ వెట్రి కగజం పార్టీ పయనిస్తుందన్నారు. రాజకీయాల్లో మేం చాలా చిన్న పిల్లలమని చాలా మంది వ్యాఖ్యానించారు. కానీ మేం ఆత్మవిశ్వాసం ముందుకు వెళతామని టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రకటించారు. టీవీకే అధ్యక్షుడు విజయ్ తొలి ప్రసంగంలో బీజేపీ, డీఎంకేలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ, డీఎంకేలు అనుసరిస్తున్న ఫాసిజం, ద్రవిడ మోడల్‌నుపై విరుచుకుపడ్డాడు. తనను ఆర్టిస్ట్‌గా పిలిచే విమర్శకులకు ఘాటు సమాధానం చెప్పారు. ఒకనాడు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలల్లో ప్రభంజనం సృష్టించిన ఎంజీఆర్, మిగతా 2లో...

## రెచ్చగొట్టిన 39 మంది పోలీసులపై.. సస్పెన్షన్ వేటు

2

మనం






# సదర్ అంటే యాదవుల ఖదర్..

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే సదర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని చెప్పాం.. మాటిచ్చినట్లుగానే ఇక నుండి సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.. జ్యోతి ప్రజ్వలన చేసి సదర్ సమ్మేళన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులను పూజించడం యాదవుల ప్రత్యేకత అని కొనియాడారు. రాష్ట్రంలోని యాదవులకు ప్రభుత్వం అండగా ఉంటుందని.. యాదవ సోదరులు అవకాశాలు అందిపుచ్చుకోండని పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిదని, నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సదర్ సమ్మేళనం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని నేను ఆనాడే చెప్పా అని, ఇక నుంచి ప్రతీ ఏటా సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహించాలని.. ఈ వేదిక నుంచి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా అన్నారు రేవంత్ రెడ్డి. సదర్ అంటే యాదవుల ఖదర్ అని, సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలన్నారు. యాదవులు రాకీయంగా ఎదగాలని అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపించామని, రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారని, ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవ సోదరులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. మూసీ పునర్జీవన ప్రాజెక్టును ఎవరూ ఆపలేరని రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. 'మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దాం.. ఈ నగరం అభివృద్ధి చేయడానికి యాదవ సోదరులు అండగా నిలబడండి.. ఏ శక్తులు అడ్డొచ్చినా నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ది. మూసీ పరివాహక ప్రాంతవాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరచబోతున్నాం. యాదవ సోదరులు అవాకాశాలను అందిపుచ్చుకోవాలి.. ఆనాడు ముషీరాబాద్‌లో అంజన్ అన్నను గెలిపించి ఉంటే.. మీవైపు నుంచి మంత్రిగా నిలబడేవారు. అంజన్ అన్న ఓడినా యాదవ సోదరులకు ప్రాధాన్యత ఉండాలని అనిల్‌కు రాజ్యసభ ఇచ్చాం.. శ్రీకృష్ణుడు కూడా ధర్మం వైపు నిలబడ్డాడు.. అందుకే కురుక్షేత్రంలో అధర్మం ఓడింది.. ధర్మం గెలిచింది.. యాదవ సోదరులారా ధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఓడిద్దాం..' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జన్వాడ ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ



**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్):** జన్వాడలోని ఫామ్‌హౌస్‌పై సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు దాడులు చేశారు. జన్వాడ రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం అర్ధరాత్రి పార్టీ నిర్వహించారు. డయల్ 100కి స్థానికుల ఫిర్యాదు చేశారు. భారీ శబ్దాలతో పార్టీ నిర్వహిస్తున్నట్లుగా వచ్చిన సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఇందులో పాల్గొన్న 24 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. అందులో విజయ్ మద్దూరి అనే వ్యక్తి కొకైన్ తీసుకున్నట్లు పరీక్షలో తేలడంతో ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే తనిఖీల్లో విదేశీ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్ యాక్ట్ సెక్షన్ 34 కింద మరో కేసును నమోదు చేశారు. మద్యం పార్టీలో మొత్తం 35 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. పాల్గొన్న వారిలో 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. ఫామ్‌హౌజ్ యజమాని రాజ్ పాకాలను కేటీఆర్ బావమరిదిగా నిర్ధారించారు. ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా మద్యం పార్టీ చేశారని గుర్తించారు. క్యాసినో పరికరాలు సైతం స్వాధీనం చేసుకోవడంతో క్యాసినో నిర్వహించినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫామ్‌హౌస్‌లో ప్లేయింగ్ కార్డ్స్, ప్లాస్టిక్ కైన్స్ వంటివి కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 30 ఎకరాల్లో రాజ్ పాకాల ఫామ్‌హౌస్ విస్తరించి ఉంది. నిబంధనలను ఉల్లంఘించి పార్టీ నిర్వహించారని చెప్పారు. కర్ణాటక లిక్కర్‌తో పాటు విదేశీ మద్యం కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏడు లీటర్ల విదేశీ మద్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. ఫామ్‌హౌస్ యజమాని, మాజీ మంత్రి కేటీఆర్ బంధువు రాజ్ పాకాల పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ విచారణలో మరికొన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని సీఐ వివరించారు. మరోవైపు జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఎక్సైజ్ అధికారులు సోదాలు నిర్వహించారు. పంచనామా తర్వాత మరికొందరిపై కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఈ మేరకు మరోసారి చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు పంచనామా చేశారు. జన్వాడ ఫామ్‌హౌస్ పార్టీ కేసులో విచారణ చేస్తున్నామని ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలియజేశారు.

ఏ1గా ఫామ్‌హౌస్ సూపర్వైజర్ కార్తీక్, ఏ2గా రాజ్ పాకాలను చేర్చామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించి పార్టీ నిర్వహించారని పేర్కొన్నారు. కర్ణాటక లిక్కర్‌తో పాటు విదేశీ మద్యం కూడా స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఏడు లీటర్ల విదేశీ మద్యాన్ని సీజ్ చేశామన్నారు. రాజ్ పాకాల పరారీలో ఉన్నారని తెలిపారు. విచారణలో మరికొన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ఎక్సైజ్ సీఐ శ్రీలత వెల్లడించారు.

మరోవైపు రాయదుర్గంలోని శైలేంద్రకు చెందిన ఓరియన్ విల్లాస్లో ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు ముగిశాయి. దాదాపు 3 గంటలపాటూ ఈ తనిఖీలు చేశారు. అటు రాజ్ పాకాల ఇంటి తాళాలను కూడా పగలగొట్టి తనిఖీలు మొదలుపెట్టారు. ప్రస్తుతం రాజ్ పాకాల పరారీలో ఉన్నారు. ఆయన పోలీసుల ముందుకి వస్తానని ఆదివారం చెప్పినా, సాయంత్రం వరకూ రాలేదు. ఆయన ఫోన్ ఫ్లైట్‌మోడ్ ఉంది. దాంతో పోలీసులు ఆయన ఇంట్లో సోదాలు చేస్తున్నారు. ఆయన ఇంట్లో విదేశీ మద్యం ఉందా, డ్రగ్స్ ఉన్నాయా అనేది తనిఖీ చేస్తున్నారు.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, బాల్క సుమన్ అరెస్ట్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు అరెస్ట్ అయ్యారు. జన్వాధ ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ కేసు దర్యాప్తులో భాగంగా



### ఫామ్‌హౌస్ ఘటనపై కేసీఆర్ ఫైర్..

జన్వాడ ఫామ్‌హౌస్ ఘటనపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. ఆదివారం సాయంత్రం ఆయన డీజీపీ జితేందర్‌కు ఫోన్ చేశారు. సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు ఎలా తనిఖీలు చేస్తారని ప్రశ్నించారు. వెంటనే సోదాలు ఆపేయాలని డీజీపీని కోరారు. కాగా, హైదరాబాద్ శివారు రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్లో రాజ్ పాకాల సోదరుడి ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. జన్వాడ ఫామ్‌హౌస్ రేవ్‌పార్టీ వ్యవహారంలో కేటీఆర్ బంధువు రాజ్ పాకాల సోదరుడి ఇంట్లో ఎక్సైజ్‌శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా తనిఖీలు ఎలా చేస్తారని బీఆర్ఎస్ నేతలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పరిస్థితి అదుపు తప్పడంతో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో విషయం తెలుసుకున్న కేసీఆర్.. డీజీపీకి ఫోన్ చేసి అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తనిఖీలు ఆపేయాలని రిక్వెస్ట్ చేశారు.

రాయదుర్గంలోని కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల నివాసం ఉంటున్న ఓరియన్ విల్లాలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. అయితే, అరెస్ట్ వారెంట్ లేకుండా ఎలా సోదాలు చేస్తారంటూ ఎక్సైజ్ అధికారులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు అడ్డుకున్నారు. విధులకు అటంకం కలిగించొద్దని పోలీసులు నచ్చజెప్పినప్పటికీ బీఆర్ఎస్ శ్రేణులు వెనక్కి తగ్గలేదు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఓరియన్ విల్లాకు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోవడం.. అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు.

ఇక శైలేంద్ర ఇంటి దగ్గర తనిఖీలు చెయ్యనివ్వకుండా అడ్డుకున్న బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అరెస్టైన వారిలో వివేకానంద, బాల్కసుమన్, పల్లా, సంజయ్, క్రిశాంక్ ఉన్నారు.

# ప్రతీకార దాడులు

మొదటి పేజీతరువాయి...

చూపించాలి. ప్రజలు, దేశానికి మేలు జరిగే అనువైన మార్గాన్ని అధికారులే నిర్ణయించాలి' అని ఖమేనీ చెప్పినట్లు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్‌ఏ పేర్కొంది. రెండు రోజులుగా ఇజ్రాయెల్ చేసిన దారుణ చర్యలను తక్కువ చేసి చూడవద్దని, అదే సమయంలో అతిగా భావించవద్దని చెప్పినట్లు తెలిపింది. రాజధాని టెహ్రాన్‌తో పాటు.. ఇలామ్, కుజెస్థాన్ ప్రావిన్సుల్లోని 20 లక్ష్యాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా 100 యుద్ధ విమానాలు, డ్రోన్లతో అక్కడి క్షిపణి, డ్రోన్ వ్యవస్థలకు భారీ నష్టం కలిగించామని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) ప్రకటించింది. ఈ వాదనను తోసిపుచ్చిన ఇరాన్.. స్వల్ప నష్టమే జరిగిందని తెలిపింది. ఈ దాడులను తక్కువ చేసి చూపించిన నేపథ్యంలోనే సుప్రీం లీడర్ ఈ విధంగా స్పందించినట్లు సమాచారం.

### ఇజ్రాయెల్లో ఉగ్రదాడి!

ఇరాన్‌పై ఐడీఎఫ్ దాడులకు పాల్పడిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్ రాజధాని సమీపంలో ఉగ్రదాడి చోటుచేసుకుంది. టెల్ అవీవ్ సమీపంలోని ఓ బస్టాండులోకి ట్రక్కు దూసుకు వచ్చి పలు వాహనాలను ఢీకొట్టింది. ఈ ఘటనలో దాదాపు 35 మంది గాయపడగా.. అందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన ఇజ్రాయెల్ రక్షణ దళాలకు చెందిన గ్లిలాట్ బేస్ బయట జరిగింది. దీంతో అక్కడే ఉన్న సాయుధ దళాలు ట్రక్కు డ్రైవరును మట్టుబెట్టాయి. ఈ ఘటనను ఉగ్రచర్యగా ఇజ్రాయెల్ దళాలు అనుమానిస్తున్నాయి.

# రాష్ట్రంలో మహిళలు సురక్షితంగా లేరు

మొదటి పేజీతరువాయి...

జరిగే చొరబాట్లు, అవినీతిలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రమేయం ఉందని ఆదివారం ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగానే బెంగాల్లో బీజేపీ సభ్యత్వం కార్యక్రమాన్ని అమిత్ షా ప్రారంభించారు. రాష్ట్రంలో కోటి మంది సభ్యులను పొందాలనే లక్ష్యంతో ఉంది. 2026లో జరిగే ఎన్నికల్లో మూడింట రెండొంతుల మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం ఎన్నికయ్యేలా సమిష్టి కృషికి అమిత్ షా పిలుపునిచ్చారు. అవినీతి, చొరబాట్లను నిలువరించేందుకు ఇదే ఏకైక మార్గమని షా పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్టీ ప్రభావాన్ని తక్కువ అంచనా వేయొద్దని, బెంగాల్లో కొన్ని సీట్లు వచ్చాయి కాబట్టి మనం ఖాళీగా ఉన్నామని మమతా బెనర్జీ భావించకూడదని పార్టీ సభ్యులను ఉద్దేశించి అమిత్ షా వ్యాఖ్యానించారు. బెంగాల్ నుంచి 30 కంటే ఎక్కువ లోక్‌సభ స్థానాలను గెలవాలని షా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో ఆందోళనలు ఉన్నాయని, సందేశాఖళీ, ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సంఘటనలు ఇందుకు సాక్ష్యం. బెంగాల్లో తల్లులు, సోదరీమణులు సురక్షితంగా లేరని, రాష్ట్రంలో మహిళల భద్రత కోసం తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. 2026లో బీజేపీని గెలిపించండి. చొరబాట్లను మేము ఆపేస్తాం. చొరబాట్లు ఆగితేనే బెంగాల్లో శాంతి నెలకొంటుంది అని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు ల్యాండ్ పోర్టు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య కనెక్టివిటీ మరియు సంబంధాలను మెరుగుపరచడంలో ల్యాండ్ పోర్టు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, ఇవి రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను కూడా మెరుగుపరుస్తాయని చెప్పారు. బెంగాల్ అభివృద్ధికి ప్రధాని మోడీ పంపిన నిధులను తృణమూల కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని ఆరోపించారు. నరేంద్రమోడీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం గత పదేళ్లలో రూ.56,000 కోట్లు ఇచ్చారని, ఈ నిధులు టీఎంసీ చేతుల్లో వెళ్లాయా..? దీనిపై విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. 2026లో రాజకీయ మార్పు తీసుకురావాలని అమిత్ షా బెంగాల్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# స్కామ్‌లపై అవగాహన అవసరం..

మొదటి పేజీతరువాయి...

చేశారు. దీన్ని నివారించడానికి.. 'ఆలోచించండి, చర్య తీసుకోండి' అనే మంత్రాన్ని దేశప్రజలతో పంచుకున్నారు. దీని గురించి గరిష్ట అవగాహన కల్పించాలని కోరారు. ఆల్ ఇండియా రేడియో నెలవారీ రేడియో ప్రోగ్రాం 'మన్ కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో.. 'డిజిటల్ అరెస్ట్'కి సంబంధించి ఓ మోసగాడు, బాధితుడి మధ్య జరిగిన సంభాషణ యొక్క వీడియోను కూడా ప్రధాని పంచుకున్నారు. ఏ ఏజెన్సీ బెదిరించదు లేదా వీడియో కాల్స్ చేయదు అని ప్రధాని తెలిపారు. ఆన్లైన్లో విచారించదు.. డబ్బు డిమాండ్ చేయదని స్పష్టం చేశారు.

### పెరుగుతున్న మోసాలు..

వేగంగా పెరుగుతున్న ఇంటర్నెట్ వినియోగం మధ్య.. 'డిజిటల్ అరెస్ట్' మోసానికి ప్రధాన మాధ్యమంగా మారుతోంది. ఇందులో ఓ వ్యక్తిని ఆన్లైన్ మాధ్యమం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం అరెస్టు చేసిందని చెప్పి.. జరిమానా కట్టాల్సి ఉంటుందని బెదిరిస్తాడు. ఇలాంటి సందర్భాల్లో చాలా మంది భయపడి బాధితులవుతున్నారు. ఇలాంటి మోసాల ముఠాలు ఎలా పని చేస్తాయి. 'ప్రమాదకరమైన గేమ్' ఎలా ఆడుతాయో 'మన్ కీ బాత్' వీక్షకులకు ప్రధాని సవివరంగా వివరించారు.

### 'ఆపండి.. ఆలోచించండి, చర్య తీసుకోండి' మంత్రం

'డిజిటల్ అరెస్టు' బాధితుల్లో అన్ని రంగాలు, వయసుల వ్యక్తులు ఉన్నారని ప్రధాని తెలిపారు. మోసగాళ్లు భయ పెట్టి తాము కష్టపడి సంపాదించిన లక్షల రూపాయలను దోచుకుంటున్నారన్నారు. అలాంటి కాల్ వస్తే భయపడవద్ద తెలిపారు. ఫోన్ కాల్ లేదా వీడియో కాల్ ద్వారా ఏ దర్యాప్తు సంస్థ కూడా ఇలా ప్రశ్నించదని స్పష్టం చేశారు. ఈ మోసానికి బలి కాకుండా ఉండేందుకు ఆపండి.. ఆలోచించండి.. చర్య తీసుకోండి అనే మంత్రాన్ని ఉపయోగించాలని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో భయపడవద్దని చెప్పారు. ప్రశాంతంగా ఉండాలని.. తొందరపడి ఏ అడుగు వేయవద్దని.. మీ వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వొద్దని చెప్పారు. వీలైతే, స్క్రీన్‌షాట్ తీసుకొని రికార్డింగ్ చేయాలని తెలిపారు.

### నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్ 1930

మీకు భయం అనిపిస్తే ఏదో తప్పు జరిగిందని అర్థం చేసుకోండి అని మోడీ అన్నారు. అటువంటి సందర్భాలలో నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్1930కి డయల్ చేసి, కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు వాటిని cybercrime.gov.inలో నివేదించాలని ప్రధాన మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. సాక్ష్యాలను భద్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ మూడు దశలు మీ డిజిటల్ భద్రతకు రక్షణగా మారతాయని.. డిజిటల్ అరెస్ట్ లాంటిదేమీ లేదని పునరుద్ఘాటించారు. ఇది కేవలం మోసమని గుర్తుంచుకోవాలని సూచించారు.

### డిజిటల్ అరెస్ట్‌పై చర్యలు తీసుకుంటున్నాం: ప్రధాని

'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న మోసాన్ని ఎదుర్కోవడానికి అన్ని దర్యాప్తు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పరస్పర సమన్వయం, నేషనల్ సైబర్ కోఆర్డినేషన్ కోసం పనిచేస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. ఇలా మోసాలకు పాల్పడిన వేలాది వీడియో కాలింగ్ ఐడీలను బ్లాక్ చేశామన్నారు. లక్షల సిమ్ కార్డులు, బ్యాంకు ఖాతాలు కూడా బ్లాక్ అయ్యాయని.. ఇలాంటి సందర్భాల్లో ఏజెన్సీలు తమ పని తాము చేసుకుపోతున్నాయని, అయితే డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలను నివారించేందుకు అవగాహన చాలా అవసరమని మోడీ అన్నారు. పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రతిచోటా దీనిపై అవగాహన కల్పించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# సుద్దపూస.. ఇప్పుడేమంటాడో..

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్):** కేటీఆర్ బామ్మర్ది రాజ్ ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ నిర్వహించడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. కేటీఆర్ టార్గెట్‌గా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'సుద్దపూస.. ఇప్పుడేమంటాడో.. బామ్మర్ది ఫాంహౌస్‌లోనే రేవ్ పార్టీలా? డ్రగ్స్ తీసుకుంటూ అడ్డంగా దొరికినా బుకాయిస్తాడేమో. సుద్దపూసను కావాలనే తప్పించారనే వార్తలొస్తున్నాయ్.' అంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు కేంద్ర మంత్రి. సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న డ్రగ్స్‌పై రాజీధోరణి ఎందుకు? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారాయన. కాంగ్రెస్, బీఆర్ఎస్ కాంప్రమైజ్ పొలిటిక్స్ సిగ్గు చేటని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. సీసీటీవీ ఫుటేజీ సహా ఆధారాలు ధ్వంసం కాకుండా చూడాలన్నారు. డ్రగస్‌పై ఉక్కుపాదం మోపాల్సిందేనని అన్నారు. బడా నేతలతోసహా రేవ్ పార్టీలో ఉన్న వాళ్లందరినీ అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానమని నిరూపించేలా చర్యలుండాలన్నారు. ఇక ఇదే వ్యవహారంపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు సైతం తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వ ఒక వైపు డ్రగ్స్ రహిత తెలంగాణా చేస్తామని ప్రకటిస్తోందని.. మరోవైపు శని, ఆదివారాలు వచ్చాయంటే రేవ్ పార్టీలు, రావ్ల పార్టీల పేరుతో విచ్చలవిడిగా డ్రగ్స్ దందా జరుగుతోందన్నారు. విదేశీ మాదక ద్రవ్యాలతో పాటు, కొకైన్లు విచ్చల విడిగా తెచ్చి భాగ్యనగరంలో డ్రగ్స్ దందా చేస్తున్నారని ఫైర్ అయ్యారాయన. శనివారం రాత్రి హైదరాబాద్ శివావర్లలో బాగా ఫేమస్ అయిన ఫామ్హౌస్లో అర్ధరాత్రి రేవ్ పార్టీ జరుగుతోందని.. వీఐపీల పిల్లలు ఉన్నారంటూ అనేక వార్తలు వచ్చాయన్నారు రఘునందన్. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫామ్హౌజ్ ఒనర్‌తో కుమ్మక్కు కాకపోతే డీజీపీ ఆ ఫామ్హౌజ్ చుట్టూ ఉన్న సీసీ ఫుటేజ్‌ను వెంటనే రిలీజ్ చేయాలని రఘునందన్ డిమాండ్ చేశారు. 12 గంటల్లోగా సీసీఫుటేజీని రిలీజ్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌ను, డీజీపీ జితేందర్‌ను డిమాండ్ చేస్తున్నానన్నారు. ఫామ్‌హౌస్‌లో ఎస్ఓటీ పోలీసులు రైడ్ చేసినప్పుడు ఫామ్ హౌజ్ లోపల, బయట ఉన్న సీసీ ఫుటేజీని వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జన్వాడ ఫామ్ హౌస్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని.. రేవంత్ రెడ్డి, కేటీఆర్లు రాజీ పడ్డారని వార్తలు వస్తున్నాయన్నారు. 12 గంటల్లోగా ప్రెస్ మీట్ పెట్టి వివరాలను వెల్లడించాలన్నారు. లేదంటే సీసీఫుటేజీ ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉందన్నారు ఎంపీ రఘునందన్. రేవంత్ రెడ్డి పొల్యూట్ కాకపోతే జన్వాడ ఫామ్హౌజ్లో శనివారం రాత్రి ఏం జరిగిందనేది ప్రజలకు తెలియజేయాలని ఎంపీ డిమాండ్ చేశారు.

# రెచ్చగొట్టిన 39 మంది పోలీసులపై.. సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్):** గతకొద్దిరోజులుగా తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు ఏక్ స్టేట్ ఏక్ పోలీస్ విదానం కోసం ఆందోళనలు చేస్తున్నారు. బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబాలు రోడ్లపై దర్నాకు దిగాయి. స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్స్, వారి కుటుంబాలను రెచ్చగొట్టిన పలువురు పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ మేరకు వారిపై తెలంగాణ ప్రభుత్వం సస్పెన్షన్ విధించింది. ఏడు బెటాలియన్ల పరిధిలో మొత్తం 39 మందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 3వ బెటాలియన్ ఇబ్రహీంపట్నం, 4వ బెటాలియన్ మమ్నూర్, 5వ బెటాలియన్ చల్వాయి, 6వ బద్రాద్రి కొత్తగూడెం, 12వ బెటాలియన్ అన్నెపర్తి, 13వ బెటాలియన్ మంచిర్యాల, 17వ బెటాలియన్ సిరిసిల్లలో పలువురు కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేశారు.

# ఎవరికీ భయపడేది లేదు

మొదటి పేజీతరువాయి...

ఎన్టీఆర్‌లు నటులు, ఆతర్వాతే రాజకీయాల్లో వచ్చారని అన్నారు. రాజకీయాలు పాము లాంటివని అన్నారు. పార్టీలో అందరూ సమానమేనని భారీగా తరలివచ్చిన అభిమానులకు స్పష్టం చేశారు. తాను రాజకీయాల్లో చిన్నపిల్లాడినే కావొచ్చు కానీ ఎవరికీ భయపడేది లేదన్నారు. సినిమాల కంటే రాజకీయాలపైనే తాను ఎక్కువ దృష్టి పెడతానని చెప్పారు. తమిళనాడులో ఒక్క బీజేపీ మినహా అన్నీ ఒకే తరహా అనుకోవచ్చు. కానీ, ఎవరి విధానం వారికి ఉందని అన్నారు. అంతేకాదు.. ఈ సభలో తన పార్టీ భావజాలాన్ని విజయ్ ప్రకటించారు. ఆయన కూడా డీఎంకే బాటలో పయనిస్తున్నట్లు సంకేతం పంపించారు. ఒకటే కులం.. ఒకరే దేవుడు అనేదే తన విధానమని ప్రకటించారు. ఇదిలా ఉండగా.. టీవీకే మహానాడుకు తమిళనాడు నలుమూలల నుంచి అభిమానులు భారీగా తరలి వచ్చారు. ప్రధాన పార్టీలకు వచ్చిన మాదిరి లక్షలాదిగా వచ్చారు. ఈ బల ప్రదర్శనతో ప్రధాన పార్టీలకు తాను కూడా బలమైన పోటీ దారుడినేనని విజయ్ సంకేతం పంపారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తొలిసారి రాష్ట్రస్థాయిలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. తమిళనాడులోని విల్లుపురం జిల్లాలో జరిగిన ఈ సభకు జనం భారీఎత్తున తరలివచ్చారు. దాదాపు 8 లక్షలకు పైగా జనం వచ్చి ఉంటారని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సభకు తరలి వచ్చిన జనాన్ని కంట్రోల్ చేసేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది.

# బాంద్రా రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట..

### తొమ్మిది మందికి గాయాలు

**ముంబై, అక్టోబర్ 27:** ముంబై మహా నగరంలో విషాదం చోటుచేసుకుంది. ముంబైలోని బాంద్రా రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట జరిగింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ ఘటనలో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. బాంద్రా టెర్మినస్‌లోని



ఒకటో నంబర్ ప్లాట్ ఫాంపై ఉదయం 5.56 గంటలకు బాంద్రా –గోరఖ్‌పూర్ ఎక్స్ ప్రెస్ రైలు ఎక్కే సమయంలో ఈ ఘటన జరిగింది. గాయబడిన వారిని భాభా ఆస్పత్రికి తరలించారు. దీపావళి పండుగ నేపథ్యంలో పండుగకు సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రయాణికులు పెద్ద సంఖ్యలో వచ్చారు. అదే సమయంలో ట్రైన్ రావడంతో తొక్కిసలాట చోటుచేసుకోవడంతో పదుల సంఖ్యలో గాయపడ్డ.. కొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారికి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. కాగా.. గాయపడిన వారిని షభీర్ అబ్దుల్ రెహ్మాన్ (40), పరమేశ్వర్ సుఖ్దర్ గుప్తా (28), రవీంద్ర హరిహర్ చుమా (30), రామసేవక్ రవీంద్ర ప్రసాద్ ప్రజాపతి (29), సంజయ్ తిల్‌క్రం కాన్గే (27), దివ్యాంశు యోగేంద్ర యాదవ్ (18), మహ్మద్, షరీఫ్ షేక్ (25), ఇంద్రజిత్ సహాని (19), నూర్ మహ్మద్ షేక్ (18) లుగా అధికారులు గుర్తించారు.

### ముంబై రైల్వే స్టేషన్ తొక్కిసలాటపై స్పందించిన రాహుల్

ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎక్కడైనా సరే ప్రారంభోత్సవాలుచ రిబ్బన్ కటింగ్‌లు చేసి.. వాటిని సరిగ్గా నిర్వహించకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని,, ముంబైలోని బాంద్రా టెర్మినస్ స్టేషన్లో జరిగిన తొక్కి సలాట ప్రభుత్వం నాసిరకం మౌలిక సదుపాయాలకు ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు. గత ఏడాది జూన్లో జరిగిన బాలాసోర్ రైలు ప్రమాదంలో 300 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే బాధితులకు పరిహారం ఇవ్వడానికి బదులుగా, బిజెపి ప్రభుత్వం సుదీర్ఘ న్యాయ పోరాటంలో చిక్కుకుందని విమర్శించారు. ఒక్కసారి ఆలోచించండి, కేవలం 9 నెలల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కూడా పడిపోయిందంటే, దీని ఉద్దేశ్యం కేవలం ప్రచారమే అని స్పష్టంగా అర్థం అవుతుంది. ఇందులో శివాజీ మహారాజ్‌కు గౌరవం లేదు, ప్రజల భద్రతను పరిగణనలోకి తీసుకోలేదని రాహుల్ గుర్తు చేశారు.

# బాణసంచా దుకాణాలకు అనుమతి తప్పనిసరి

- నిబంధనలు పాటించాలి
- హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్

**హుస్నాబాద్,అక్టోబర్ 27,(మనం న్యూస్):** హుస్నాబాద్ డివిజన్‌లో ఏర్పాటు చేయనున్న బాణసంచా దుకాణాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, రెండు ఫైర్ ఎక్స్‌ట్రిమిషన్‌లు ఉంచాలన్నారు. బాణాసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్, మున్సిపల్, అగ్నిమాపక, విద్యుత్ శాఖ నిర్ధేశించిన ప్రదేశంలో మాత్రమే



అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణాదారులు తప్పనిసరిగా తమ లైసెన్స్‌లు రెన్యువల్ చేసుకోవాలన్నారు. బాణసంచా దుకాణాదారులు బకెట్‌లలో ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. టపాసుల దుకాణానికి నిర్ధేశిత రుసుం చెల్లించాల్సి ఉంటుంది అన్నారు. విద్యుత్ ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల నుండి అనుమతి తప్పనిసరి అన్నారు. ఈ లైసెన్స్‌లు మూడు రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి అన్నారు. ప్రతి దుకాణం వద్ద ఎక్స్‌టెన్షనల్ తప్పనిసరిగా ఉంచాలన్నారు. 200 లీటర్ల వాటర్ బ్యారల్ ఉంచాలన్నారు. నాలుగు ఇసుక బకెట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆరు నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణంలో పాత కరెంట్ తీగలు ఉపయోగించరాదని, జాయింట్ కెబుల్స్ వాడవద్దు అన్నారు. ల్యాంప్‌లు, పెట్రోమ్యాక్స్‌లు దుకాణాల వద్ద ఉంచరాదన్నారు. దుకాణాల్లో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు మాత్రమే పని చేయాలన్నారు.

## ఉద్యోగ నియామకాల్లో 20శాతం వృద్ధి

**ఢిల్లీ, అక్టోబర్ 27 :** పండగ వేళ నియామకాలు జోర ందుకున్నాయి. మరీ ముఖ్యంగా ఇ- కామర్స్, ఆతిథ్య విభా గాల్లో జాబ్ పోస్టింగ్లు 20శాతం పెరిగి 2.16లక్షలకు చేరాయి. ప్రము ఖ నెట్వర్కింగ్ ప్లాట్ఫామ్ అప్నా విడు దల చేసిన తాజా నివేదికలో ఈ విష యం వెల్లడైంది. వేసవి సమయం లో మందగించిన వ్యాపారాల్ని తిరిగి పుం జుకోవడంపై సంస్థలు దృష్టి పెట్టాయి. పండగ సీజన్లలో గతేడాదికి మించి విక్రయాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అందులో భాగంగా నియామకాలు చేపట్టాయి. వాణిజ్య పరిశ్రమ వేగవంతమైన విస్తరణ నియామకాలు ఊపందుకోవడానికి దోహదం చేసింది. లాజిస్టిక్స్, కార్యకాలాపాల్లో జాబ్ పోస్టిం గ్లు 70శాతం పెరిగాయి. ఇక రిటైల్, ఇ- కామర్స్ విభాగా ల్లో నియామకాలు 30 శాతం, రెస్టరంట్, ఆతిథ్యరంగంలో 25శాతం పెరిగాయి.

### స్విగ్గీ ఐపీఓ..మార్కెట్లోకి ఎంట్రీ ఎప్పుడంటే..?

పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా ఫుడ్ డెలివరీ ప్లాట్ఫామ్లు జొమాటో, స్విగ్గీ సైతం నియామకాలను పెంచాయి. ఈ హైరింగ్ ట్రెండ్ మెట్రో నగరాలకే పరిమితం కాలేదు. టైర్-2, టైర్- 3 నగరాల్లో కూడా నియామకాల్లో వృద్ధి నమోదైంది. ఇక లఖ్నవూ, అహ్మదాబాద్, సూరత్, భు వనేశ్వర్, భోపాల్, ఇండోర్, కాన్పూ ర్, చండీగఢ్, పట్నా

## మానాయికుంటకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్) :** తిరుమలగిరి మున్సిపాలిటి, మండల ంలోని వివిధ గ్రామాల నుండి ఛలో మానాయి కుంట మూసీ ప్రక్షాళన రైతుల ఆత్మీయ సమ్మేళనం సభకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. సమ్మేళన సభకు వెల్లిన వారిలో తిరుమలగిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ నాయకులు వంగూరి అవిలయ్య, కడమంచి శ్రీను, కన్నెబోయిన లింగయ్య, దేశగాని నర్సయ్య, వంగూరి లింగయ్య, గోడిశాల మల్లయ్య, పత్తి మల్లయ్య, వజ్జ రాజమల్లు, మహిళలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## 11కేవీ విద్యుత్ వైరు తగిలి హర్వెస్టర్ డ్రైవర్ మృతి

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్):** 11కేవీ విద్యుత్ వైరు తగిలి హర్వెస్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన జా జిరెడ్డిగూడెం మండలం కొత్తగూడెం లో రోడ్డులో చోటుచేసుకుంది. పోలీ సులు తెల్పిన వివరాల ప్రకారం జాజి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన రూపాని నరేష్‌కు చెందిన హార్వెస్టర్‌కు ఓరిస్సా రాష్ట్రం బాపన్‌పల్లి గ్రామానికి చెందిన దెవ్‌డి దిపక్ డ్రైవర్‌గా పనిచే స్తున్నాడు. శనివారం రాత్రి ట్రాక్టర్‌లో హర్వెస్టర్‌ను తీసుకెళ్తుండగా ప్రమా దవశాత్తు 11కేవీ విద్యుత్ వైరు తగిలి హర్వెస్టర్ డ్రైవర్ దిపక్ మృతి చెందాడు. దానిలో ఉన్న దెబాశిష్ బిశ్వాకు పెనుప్రమాదం తప్పింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సీహెచ్. భాలకృష్ణ తెలిపారు. పోస్టుమార్ట నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# క్లౌడ్‌పై ఐటీ కంపెనీ జాబ్‌మేళా సక్సెస్

- జాబ్‌మేళాలో 100 మందికి అవకాశం
- క్లౌడ్‌పై ప్రతినిధులను సన్మానించిన నిర్వాహకులు

**హుస్నాబాద్, అక్టోబర్ 27(మనం న్యూస్) :** క్లౌడ్‌పై ఐ.టీ.కంపెనీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్ చొరవతో ఆదివారం సిద్ధార్థ స్కూల్‌లో నిర్వహించిన జాబ్‌మేళా సక్సెస్ అయ్యింది. జాబ్‌మేళాలో డిగ్రీతో పాటు చదువులు పూర్తి చేసిన నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో హాజరైనారు. ఉద్యోగాల ఎంపిక కోసం వచ్చిన క్లౌడ్‌పై ఐ.టీ.కంపెనీ ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటుర్వ్యూ నిర్వహించి ప్రతిభ కనబరిచిన 100 మంది నిరుద్యోగులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వారం రోజుల్లో హైదరాబాద్‌కు తీసుకెళ్లి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ ప్రాంత నిరుద్యోగులకు 100 మందికి ఉపాధి కల్పించిన సంస్థ ప్రతినిధులకు



నిర్వాహకులు డా.అక్కు శ్రీనివాస్, వడ్డేపల్లి వెంకటరమణ, అయిత శ్రీధర్, శ్రీకాంత్, చీకోటి సతీష్, తదితరులున్నారు.

# జన్వాడలో సోదాలు చేసి.. రాయదుర్గంలో రచ్చ చేయడం సరికాదు

**హైదరాబాద్, అక్టోబర్ 27 :** జన్వాడ ఫామ్‌హౌస్లో సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు దాడులు నిర్వహించి 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసు కున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. దీనిపై భారాస నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌కు ఓరియన్ విల్లాస్కు సంబంధమేంటని ప్రశ్నించారు. పార్టీ జరిగిన ప్రదేశం వదిలేసి గేటెడ్ కమ్యూనిటీలో ఎలా తనిఖీలు నిర్వహిస్తారని మండిపడ్డారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యా దవ్, వేముల ప్రశాంత్రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి తదితరులు మాట్లాడారు. ''కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల జన్వాడలో సొంతిల్లు కట్టుకొని గృహప్రవేశం చేశారు. వారి కుటుంబ సభ్యులంతా అక్కడ కలుసుకున్నారు. పోలీసులు మాత్రం అక్కడ సీన్ మొత్తం మార్చారు. కేటీఆర్ ఎదుగుదల ఓర్వలేకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారు. అక్కడ కేవలం 4 బాటిళ్లు మాత్రమే ఉన్నాయి. దీనికి అంత రాద్ధాంతం చేయాల్సిన అవసరం ఏముంది? నాలుగు బాటిళ్లు ఎక్కువగా ఉన్నాయని కేసు నమోదు చేస్తామన్నారు. అంత వరకు బాగానే ఉంది. డ్రగ్స్, క్యాసినో ఇవన్నీ తెరమీదకు ఎందుకు తీసుకొస్తున్నారు? జన్వాడ ఎక్కడుంది. గేటెడ్ కమ్యూనిటీలోని రాజ్ పాకాల ఇల్లు ఎక్కడుంది. అక్కడ పార్టీలు జరిగితే.. ఇక్కడ సోదాలు చేయడమేంటి? రాజకీయాల్లో విమర్శ, ప్రతి విమర్శలు ఉంటాయి. కానీ, వ్యక్తిగతమైన కక్షలు రాజకీయాల్లో మొదటిసారి చూస్తున్నా. సెర్చ్ వారెంట్ లేకుండా బలవంతంగా ఇంట్లోకి వెళ్లడం ఏంటి? ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? కచ్చి తంగా దీనిపై న్యాయ పోరాటం చేస్తాం. ఇలాంటి ఉద్దేశ పూర్వక కుట్రలకు స్వస్తిపల కాలి'' అని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

### స్కామ్‌లను ప్రశ్నిస్తున్నందుకే: వేముల ప్రశాంత్‌రెడ్డి

కాంగ్రెస్ నేతల స్కామ్లను ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ బంధువులను రేవంత్రెడ్డి టార్గెట్ చేశారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ను రాజకీయంగా ఎదు ర్కోలేక కుటుంబ సభ్యులను లాగుతున్నారని మండిపడ్డారు. ''తనిఖీల్లో డ్రగ్స్ లాంటివి దొరకలేదు. కేవలం 7 బాటిళ్లు ఉన్నాయి. 4 బాటిళ్లు ఎక్కువగా ఉండడంతో కేసు నమోదు చేస్తున్నాం అని పోలీసులు అన్నారు. జన్వాడలో పార్టీ జరిగితే, గేటెడ్ కమ్యూనిటీలో సోదాలు చేస్తున్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా ఇంట్లోకి వెళ్లి, వాళ్లే ఏదో పెట్టి.. ఇదిగో దొరికిందంటూ కొత్త వివాదానికి తెరలేపుతారేమో. మా న్యాయవాది, లేదా ఓ జడ్జి సమ క్షంలో సోదాలు చేయండి. ఓ పెద్ద నేత నేతృత్వంలో ఇదంతా జరుగుతోందని మాకు తెలు సు. నలుదిక్కులా కెమెరాలు పెట్టి తనిఖీలు చేయండి. లేదంటే తక్షణమే అక్కడ సోదాలు ఆపండి'' అని వేముల డిమాండ్ చేశారు.

### ఇది కావాలని చేస్తున్న కుట్ర: శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణలో ప్రతి కార్యక్రమానికి మద్యం సహజం. విదేశాలకు ఎవరైనా వెళ్తే 3 బాటిళ్లు తెచ్చుకోవచ్చు. అలా ఏడాదికి రెండుమూడు సార్లు వెళ్తే ఓ 10 బాటిళ్లు దాటుతా యి. ఆమాత్రం దానికి జన్వాడలో సోదాలు చేసి.. రాయదుర్గంలో రచ్చ చేయడం సరికా దు. ఇది కావాలని చేస్తున్న కుట్రగా అనిపిస్తోంది. ఇలాంటి చర్యలకు చరమగీతం పాడా ల్సిన అవసరం ఉంది'' శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్స్

**హైదరాబాద్, అక్టోబర్ 27 :** తెలంగాణలో వారం రోజుల పాటు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అక్టోబరు 21 నుంచి ప్రారంభమైన పరీక్షలు నిన్న సాయంత్రం 5గంటలతో పూర్తయ్యాయి.. మొత్తం 513 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. 31,383 మంది అభ్యర్థులు మెయిన్స్కు అర్హత సాధించగా.. వీరిలో అత్యధికులు పరీక్షలకు హాజరయ్యారు. స్పోర్ట్స్ కేటగిరిలో 20 మందిని అదనంగా పరీక్షలకు అనుమతించారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ కోసం హైదరాబాద్ ,రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ నెల 21 నుంచి ప్రారంభమైన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను ఈరోజు సాయంత్రం 5 గంటలతో ముగిశాయి. అయితే గ్రూప్ 1 మెయిన్స్కు అర్హత సాధించిన వారిలో చాలా మంది పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. దీంతో ఉద్యోగాల కోసం పోటీ పడే అభ్యర్థుల సంఖ్య తగ్గింది.

### గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల హాజరు శాతం..

అక్టోబర్ 21న జనరల్ ఇంగ్లీష్ (క్వాలిఫయింగ్ టెస్ట్) పరీక్షకు 22,744 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరు శాతం 72.4గా ఉంది.

అక్టోబర్ 22న పేపర్ 1- జనరల్ ఎస్సే పరీక్షకు 21,817 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరు శాతం 69.4గా ఉంది.

అక్టోబర్ 23న పేపర్ 2- హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ పరీక్షకు 21,429 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరుశాతం 68.2గా ఉంది.

అక్టోబర్ 24న పేపర్ -3 ఇండియన్ సొసైటీ, కాన్స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్ పరీక్షకు 21,264 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరు శాతం 67.7గా నమోదైంది.

అక్టోబర్ 25న పేపర్ 4- ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్షకు 21,195 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరు శాతం 67.4గా నమోదైంది

అక్టోబర్ 26న పేపర్ 5- సైన్స్ అండ్ టెక్నాలజీ, డేటా ఇంటర్ప్రెటేషన్ పరీక్షకు 21,181 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరు శాతం 67.4గా ఉంది.

ఇక ఈ నెల 25న నిర్వహించిన పేపర్ 4- ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్షలో ఓ మహిళా అభ్యర్థి కాపీయింగ్కు పాల్పడ్డారు. రంగారెడ్డి జిల్లా సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజ్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసేందుకు వచ్చిన మహబూబ్నగర్ జిల్లా ఖానా పూర్కు చెందిన లక్ష్మి చిట్టీలు తీసుకుని వచ్చి కాపీయింగ్కు పాల్పడేందుకు యత్నించింది. ఇది గుర్తించిన సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఆమెను డిబార్ చేస్తున్నట్టుగా టీజీపీఎస్సీ ప్రకటించింది.26న పేపర్ -5 రోజున కూడా మరో అభ్యర్థి కాపీయింగ్కు పాల్పడేందుకు యత్నించాడు. నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజ్లో ఏర్పా టు చేసిన పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసేందుకు వచ్చిన ఓ అభ్యర్థిని తనిఖీ చేయగా అతని వద్ద చిట్టీలు కనిపించాయి. దీంతో అతడిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని టీజీపీ ఎస్సీ తెలిపింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోంది

**హైదరాబాద్, అక్టోబర్ 27 :** రాజ్ పాకాల సొంతిల్లు కట్టుకుని గృహ ప్రవేశం చేసుకుంటే.. రేవ్ పార్టీ అంటూ బద్నాం చేయడంపై మాజీ మంత్రి హరీశ్రావు మండిపడ్డారు. ప్రత్యర్థులను ఎదురించలేని వాళ్లే ఇలా తరచూ కుటుంబాలను లక్ష్యంగా ఎంచుకుం టారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీని ఎదు ర్కొనే దమ్ములేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని మం డిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ అనుసరిస్తున్న ప్రతీకార రాజకీయాలు, డైవర్షన్ టాక్టిక్స్ను హరీశ్రావు ఖండించారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్ద ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులను అరెస్టు చేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘ టనలతో రాహుల్ గాంధీ మొహబ్బత్ కా దుకాన్ ( ప్రేమ దుకాణం) నిజస్వరూపం పూర్తిగా బట్టబ

### కేటీఆర్ నివాసం దగ్గర ఉద్రిక్తత

హైదరాబాద్లోని ఓరియన్ విల్లాస్ దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్దకు ఆదివారం మధ్యాహ్నం భారీగా చేరుకున్న పోలీసులు బలవంతంగా లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకుని నిరసనలు తెలిపారు. ఈ క్రమ ంలో బీఆర్ఎస్ నేతలతో పోలీసులు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేపీ వివేకానంద, కల్వకుంట్ల సంజయ్, బాల్క సుమన్, మన్నె క్రిశాంక్, రాజుసాగర్, రాకేశ్, ఆశిష్ యాదవ్ సహా 15 మంది అరెస్టు చేశారు.

# హర్యానా-రాజస్థాన్ పోలీసుల మధ్య వార్

**జైపూర్, అక్టోబర్ 27 :** టికెట్ తీసుకోనందుకు హర్యానాకు చెందిన ఓ మహిళా కాని స్టేబుల్కు రాజస్థాన్ రోడ్వేస్లో చలాన్ జారీ చేశారు. దీంతో హర్యానా, రాజస్థాన్ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ ఘర్షణ కారణంగా.. హర్యానా పోలీసులు రాజస్థాన్ రోడ్వేస్కు చెందిన 90 బస్సులకు చలాన్లు జారీ చేయగా.. ఆదివారం రాజస్థాన్లో హర్యా నా రోడ్వేస్ బస్సులకు 26 చలాన్లు జారీ చేయబడ్డాయి. అసలు ఏం జరిగిందంటే.. హర్యా నాకు చెందిన ఒక మహిళా కానిస్టేబుల్ రాజస్థాన్ రోడ్వేస్ బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆమె టికెట్ తీసుకోకపోవడంతో కండక్టర్ లేడీ కానిస్టేబుల్కు చలాన్ జారీ చేశారు. ఈ మొ త్తం ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. దీంతో హ ర్యానా పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజస్థాన్ రోడ్వేస్లో చలాన్లు భయాందోళనలు సృష్టిస్తున్నాయి. దీని తర్వాత, హర్యానా పోలీసులు రాజస్థాన్ నుంచి వెళ్లే ప్రతి బస్సుకు.. పొల్యూషన్ సర్టిఫికేట్, డ్రైవర్, కండక్టర్ల సరైన యూనిఫాం, టైర్లలో గాలి పేరుతో చలాన్ జారీ చేస్తున్నారు. గత రెండు రోజులుగా హర్యా నా పోలీసులు హఠాత్తుగా భారీ మొత్తంలో చలాన్లు జారీ చేయడం రాజస్థాన్ రోడ్వేస్లో కలకలం సృష్టించింది. ఈ విషయం ఇప్పుడు రాజస్థాన్ ప్రభుత్వ పెద్దలకు చేరిందని చెబుతున్నారు. ఇప్పుడు రాజస్థాన్ రవాణా శాఖ అధికా రులు హర్యానా పోలీసు అధికారులతో మాట్లాడుతున్నారు. టికెట్ తీసుకోన ందుకు మహిళా కానిస్టేబుల్కు చలాన్ జారీ చేసిన వైరల్ వీడియో కారణం గా.. రాజస్థాన్ – హర్యానాలో భారీ కలకలం చెలరేగింది.

## నవంబర్ 1 నుంచి ఓటీపీ బాధలకు చెక్

**ఢిల్లీ, అక్టోబర్ 27 :** ఆన్లైన్ షాపింగ్, బ్యాంకింగ్ లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, సోషల్ మీడియా వేదికలు ఇలా అన్నింట్లో ఓటీటీ సర్వ సాధారణంగా మారింది. ఇక త్వరలో ఈ ఓటీపీ సమస్యకు చెక్ పడనుంది. నవంబర్ 1 నుంచి ట్రాయ్ కొత్త నిబంధనలు అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఓటీపీలను రద్దు చేయాలంటూ టెలికం సంస్థకు ట్రాయ్ ప్రతిపాదనలు పంపింది. ట్రాయ్ కొత్త ప్రతిపాదనలను ఎయిర్టెల్, రిలయన్స్ జియో, వోడాఫోన్ ఐడియా వంటి సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి. కానీ ఈ నిబంధనలు అమలు చేయాల్సిందేనని ట్రాయ్ స్పష్టం చేయడంతో కనీసం గడువు ఇవ్వాలని కోరుతున్నాయి. ఓటీపీల వల్ల కస్టమర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారనేది ట్రాయ్ చెబుతున్న వాదన. వాస్తవానికి 2023 ఆగస్టులోనే వివిధ బ్యాంకులు, ఫైనాన్సింగ్ సంస్థల నుంచి వచ్చే ఓటీపీలను నియంత్రించాలని ట్రాయ్ ఆదేశించింది. కానీ అప్పట్నించి వాయిదా పడుతూ వస్తోంది. ఇక నవంబర్ 1 నుంచి విధిగా ఓటీపీ సేవలు బంద్ చేయాలని ఆదేశించింది.విదేశాలనుంచే కాకుండా దేశంలో కూడా సైబర్ నేరాలు పెరిగిపోతున్న క్రమంలో వాటిని అకరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఇంటర్నేషనల్ ఇన్కమింగ్ స్పూఫ్డ్ కాల్స్ ప్రివెన్షన్ సిస్టమ్ అందుబాటులోకి తెచ్చింది. త్వరలో ఇది పూర్తిస్థాయిలో ప్రారంభం కానుంది. ట్రాయ్ కొత్త ఆదేశాల ప్రకారం ఓటీపీలు నియంత్రించగలిగితే స్కామర్లకు తాత్కాలికంగా చెక్ చెప్పినట్టవుతుంది.

## ఇరాన్ శక్తిని ఇజ్రాయెల్‌కు చూపాలి

**టెహ్రాన్, అక్టోబర్ 27 :** ఇజ్రాయెల్ వైమానిక దాడులపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. ఇరాన్ శక్తిని ఇజ్రాయెల్కు చూపాలని పిలుపునిచ్చారు. జియోనిస్ట్ పాలకుల (ఇజ్రాయెల్) దుర్మార్గాన్ని తక్కువగా అంచనా వేయకూడదు లేదా అతిశయోక్తి చేయకూడదని అన్నారు. ఇరాన్ సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడుల గురించి అయతుల్లా అలీ ఖమేనీ ఆదివారం స్పందించారు. 'రెండు రాత్రుల క్రితం జరిగిన ఇజ్రాయెల్ దుష్టపాలన చర్యలను అతిశయోక్తి చేయకూడదు. లేదా తక్కువగా అంచనా వేయకూడదు. ఇజ్రాయెల్ పాలకుల తప్పుడు లెక్కలను భంగం చేయాలి. ఇరాన్ శక్తి, దేశ యువత బలం, సంకల్పం, చొరవను వారికి అర్థం చేయడం చాలా అవసరం' అని అన్నారు. కాగా, ఇజ్రాయెల్ దురాక్రమణపై ప్రతిస్పందించే హక్కు ఇరాన్కు ఉందని ఖమేనీ తెలిపారు. 'ఇరాన్ ప్రజల శక్తి, సంకల్పాన్ని ఇజ్రాయెల్ పాలకులకు ఎలా తెలియజేయాలో, దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే చర్యలను ఎలా తీసుకోవాలో అధికారులు నిర్ణయించాలి' అని అన్నారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడుల్లో ముగ్గురు సైనికులు మరణించినట్లు ఇరాన్ తెలిపింది. అలాగే నష్టం చాలా తక్కువేనని పేర్కొంది. తమను తాము రక్షించుకుంటామని ఇరాన్ స్పష్టం చేసింది. అయితే ఇరాన్ ప్రతీకార దాడులకు పాల్పడితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇజ్రాయెల్ హెచ్చరించింది.

## ట్రంప్ గెలిస్తే రిస్కులో మహిళలు

**వాషింగ్టన్, అక్టోబర్ 27 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్కు మద్దతుగా మాజీ అధ్యక్షుడు ఒబామా సతీమణి మిషెల్ ఒబామా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్ ట్రంప్ అధికారంలోకి వస్తాడేమోనని భయపడుతున్నట్లు మిషెల్ తెలిపారు. ట్రంప్ అధికారంలోకి వస్తే మహిళలు రిస్కులో పడతారని ఆమె హెచ్చరించారు. ట్రంప్ పాలనలో నెలకొన్న అస్థిరత చూసిన తర్వాత కూడా ప్రజలు ఆయనకు ఇంకా మద్ధతివ్వడం తనలో ఆగ్రహం కలిగిస్తోందన్నారు. కమలా హారిస్ ఎన్నికల్లో విజయం సాధిస్తే దేశానికి ఓ అసాధారణ అధ్యక్షురాలు అవుతారన్నారు. అబార్షన్ హక్కుపై చట్టం చేయాలని అమెరికా కాంగ్రెస్ను హారిస్ కోరడాన్ని తాను సమర్థిస్తున్నానని తెలిపారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు హారిస్ కృషి చేస్తున్నారన్నారు. అబార్షన్ హక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తున్న ట్రంపుకు అధికారం ఇచ్చి మహిళలను ప్రమాదంలో పడేయొద్దని పురుషులను మిషెల్ ఒబామా అభ్యర్థించారు.

## పంజాబ్‌లో 105 కిలోల డ్రగ్స్ స్వాధీనం

**చండీగఢ్, అక్టోబర్ 27 :** పంజాబ్లో భారీగా మాదక ద్రవ్యాలు పట్టుబడటం కలకలం రేపుతోంది. దాదాపు 105 కేజీల డ్రగ్స్ను పోలీసులు సీజ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో దీని విలువ వందల కోట్లలో ఉంటుందని అంచనా. సముద్ర మార్గంలో పెద్ద మొత్తంలో డ్రగ్సును తరలిస్తున్నట్లు ఇంటెలిజన్స్ వర్గాలకు సమాచారం అందడంతో.. పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. పాకిస్థాన్ నుంచి జలమార్గాల్లో మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామని రాష్ట్ర డీజీపీ గౌరవ్ పేర్కొన్నారు. వారి వద్ద ఉన్న పెద్ద రబ్బరు ట్యూబ్లు, తుపాకులు, 105 కేజీల హెరాయిన్, 31.93 కేజీల కెఫిన్ అన్హైడ్రస్, 17 కేజీల డీఎంఆర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. పాకిస్థాన్కు చెందిన డ్రగ్ స్మగ్లర్‌తో సంబంధం ఉన్న నవజ్యోత్ సింగ్, లవ్‌ప్రీత్ కుమార్లను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. ఇందులో ప్రమేయం ఉన్న మరింత మంది నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు.

SURABHI DAYAKAR RAO COLLEGE OF PHARMACY
Rimmanaguda, Gajwel-Siddipet-502312
Approved by PCI, New Delhi, Affiliated to JNTU Hyderabad
(Sponsored by Surabhi Educational Society)
(Regd: 3819, Estd:1990)

ADMISSION NOTIFICATION FOR A.Y 2024-25
B.PHARMACY CATEGORY-B SEATS(30%: 18 seats)
Eligible candidates can apply for management seats in person by paying application fee of Rs. 600/- from office. Last date for submission of filled application form is 10/11/2024.

Contact Nos:8179054347, 9246918821
www.sdrcpedu.org

# మత్స్యకారుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మిడ్ మానేరులో చేప పిల్లల విడుదలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది



**వేములవాడ,అక్టోబర్ 27 (మనం న్యూస్):**మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో మిడ్ మానేరు పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో ఉచితంగా 80 వేల చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు 100% సబ్సిడీతో ఉచిత చేప బిల్లులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంల నిర్వహిస్తున్నారని తెలిపారు. అక్టోబర్ 4న మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఎల్ఎండిలో చేప పిల్లల్ని విడుదల చేశారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 53 కోట్ల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికులకు ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు.మిడ్ మానేరు జలాశ పరిధిలోని రుద్రావరం గ్రామంలో గతంలో కేజీ కల్చర్ చేప పిల్లల పెంపకంపై అవగాహన కల్పించామని మత్స్యకారులు ముందుకు వస్తే సబ్సిడీ ద్వారా కేజీ కల్చర్ చేపల యూనిట్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మికత్వం ధార్మిక క్షేత్రంగా విరజిల్లుతుందని అన్నారు. మన ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఇప్పటికే వేములవాడలో 50 కోట్లతో యారన్ డిపో, రాజన్న ఆలయ అభివృద్ధికి 50 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి, అర్బన్ తాసిల్దార్ మహేష్ కుమార్తదితరులు పాల్గొన్నారు.

## ఆక్ట్ ఆర్థిక సహాయం



**రామకృష్ణాపూర్,అక్టోబర్ 27 (మనం న్యూస్):**రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన చేతి శ్యామ్ శైలజ దంపతుల చిన్న కుమారుడు దుర్గ వరుణ్ మూడు సంవత్సరాల బాలుడు వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు వేడిగా ఉన్న సాంబార్ పాత్రలో పడగా ఒళ్లంతా తీవ్ర గాయాలు కావడంతో వైద్య ఖర్చులు నిమిత్తం ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ (ఆక్ట్) సభ్యులు ఇరవై వేల రూపాయల చెక్కును సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు సట్ల మహేందర్,అధ్యక్షుడు, కే తిరుపతి, సభ్యులు జెట్టి శ్రీనివాస్,బండారి భూమేష్, బీనవేన సంపత్,మోటం తిరుపతి, బొక్కల తిరుపతి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి డెడ్ బాడీ ఫ్రీజర్ వితరణ




**గంగాధర, అక్టోబర్ 27 ( మనం న్యూస్):**గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన చిప్ప సత్యనారాయణ కళావతి గ్రామ పంచాయతీకి డెడ్ బాడీ ఫ్రీజర్ వితరణ చేశారు. తన సోదరి దివంగిత చిప్ప భూదేవి జ్ఞాపకార్థంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం చేతుల మీదుగా గ్రామ ప్రజల సమక్షంలో ఉప్పర మల్యాల గ్రామ పంచాయతీకి డెడ్ బాడీ ఫ్రీజర్ వితరణ గావించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హర్షం వ్యక్తం చేస్తూ చిప్ప సత్యనారాయణ కళావతిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పురుమల్ల మనోహర్, నాయకులు పడతపల్లి కిషన్, జాగరపు శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక బుచ్చయ్య, గ్రామ ప్రజలు బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దం నగేష్, కర్ర బాపురెడ్డి, ఆల్ల విజేందర్రెడ్డి, చిప్ప శ్రీనివాస్, పిట్టల మల్లేశం, దోమకొండ మహేష్, దోర్నాల శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి సన్మానం



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 27 (మనం న్యూస్):**విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది డా రాజలింగు మోతె అన్నారు.జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం ఇంటర్నెట్ వినియోగం పై లాభనష్టాలు అనే అంశంపై 8, 9,10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా 8వ తరగతి విద్యార్థి ఆడెపు అక్షర ప్రథమ స్థానంలో నిలిచినందుకుగాను,ఆదివారం సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చున్నం బట్టి వాడలో గల విద్యార్థిని ఇంట్లో తల్లిదండ్రుల సమక్షంలో ఆ విద్యార్థినిని అభినందించి,ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కాంపెల్లి హరి చరణ్,డి వెంకట్, తల్లిదండ్రులు వాణి,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఈఓ



**వేములవాడ, అక్టోబర్ 27 (మనం న్యూస్):** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి ఆకస్మితంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ కళ్యాణకట్ట, ప్రసాదాల విక్రయశాల, ముఖ్యఅలయం నిత్యకల్యాణ మండపం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం కల్యాణ కట్టలోని నాయి బ్రహ్మణలు భక్తుల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.లడ్డు పులిహోర ప్రసాదాల తయారీలో శుచి శుభ్రత పాటించాలని, ప్రసాదాల నాణ్యతను విధిగా పరిశీలించాలని సంబంధిత ఉద్యోగులకు సూచించారు.ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇంచార్జి లకు హెచ్చరించారు.వీరి వెంట ఆలయ ఈఈ రాజేష్,ఏఈఓ శ్రావణ్ ,డీఈ మహిపల్ రెడ్డి,పర్యవేక్షకులు తిరుపతిరావు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రు రవీందర్



**చిగురు మామిడి, అక్టోబర్, 27 (మనం న్యూస్):**తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పలు రకాల అభివృద్ధి పథకాలకు ఆమోదముద్ర వేయడం పట్ల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని మాజీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో గీకు రు రవీందర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అంచెలంచెలుగా పూర్తి చేస్తుందని చెప్పారు గత పది ఏళ్ల కాలంలో సామాన్యుడు ఉండడానికి కనీసం స్వంత ఇల్లు లేకపోవడం శోచనీయమన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరుతొ గ్రామీణ ప్రాంతాల పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతు ందన్నారు. అదేవిధంగా గతములో ఏ ప్రభుత్వము చేపట్టలేని కులగణన సాహసోపే తమైన చర్యగా భావించాల న్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సబ్ కమిటీ వేయడం, 150 కోట్లు వెచ్చి ంచడం సంతోషకరమన్నారు. కులగనణ నివేదిక సమర్పి ంచడానికి నవంబర్ 30 తారీ ఖు గడువు విధించడం ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమం అని చెప్పారు కుల గనణతో రాష్ట్రంలోని వెనుకబడిన కులాలన్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యా ఉద్యోగపరంగా అభ్యున్నతిని సాధిస్తాయన్నారు. అన్ని గ్రామాల నుండి మండ ల కేంద్రానికి, అన్ని జిల్లా కేంద్రాల నుండి హై దరాబాద్ కు ఫోర్ లైన్స్ రోడ్లు సుమారు 16-17 వేల వేల కిలోమీటర్ల మేర వేయు టకు ఆమోదిం చడం గ్రామీణ ప్రాంతాల రవాణ సౌకర్యా న్ని పరిచినట్లు అవుతుందన్నారు. అంతేగాక ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం, మెట్రో రైళ్ళ విస్తరణ, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు స్థలం కేటాయింపు లాంటి అనేక అభివృద్ధి పనులకు సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపడము పట్ల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నా యాన్నారు.

## ఘనంగా బుర్ర సంజయ్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 27( మనం న్యూస్) :**నవ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్.టీ.ఎస్.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ కపిల్ బాల కుటీరంలో జిల్లా అధ్యక్షుడు సాయి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులకు పండ్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాటాడుతూ విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ కోరకు ఎన్నో పోరాటలు చేసిన నాయకుడని కొనియాడారు. విద్యా రంగ సమస్యల పై పోరాటం చేస్తూ ప్రజా సమస్యలపై ప్రజల తరపున పోరాటం చేసిన యువ నాయకుడు బుర్ర సంజయ్ కుమార్ అని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో సంజయ్ ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మునుగంటి వినయ్, ప్రేమ్ చందర్, చకిలం సాయి, సాహిత్, విష్ణు, పార్థు, రాహుల్, మహితేజ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



- ఉద్యమకారుల మండల అధ్యక్షుడు బండారి సుధాకర్

**ముత్తారం, అక్టోబర్ 27( మనం న్యూస్):**తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమకారులబంధువుగా సీఎం రేవంత్ రెడ్డి మారాలని ఆదివారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో సమావేశం నిర్వహించారు. ఉద్యమకారుల ముత్తారంమండల అధ్యక్షుడు బండారి సుధాకర్ మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి ఉద్యమకారుల మండల మహిళా అధ్యక్షురాలు ఇందారపు లక్ష్మిలు విలేకరులతోమాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు . ఉద్యమకారుల కి ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేసి ఉద్యమ కళాకారులకి సాంస్క ృతిక సారధిలో 100 మందికి ఉద్యోగాలు కల్పించాలని కోరారు, అమరవీరుల కుటుంబాలను ఆదుకొని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు ఉద్యమ కళాకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి వృద్ధ కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు .ఉద్యమ కళాకారులను తెలంగాణ రాష్ట్ర సాధకులుగా గుర్తించి గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు బర్ల నరేష్ కార్యదర్శి అల్లం తిరుపతి తూటి లక్ష్మణ్ కలవేన బాలమల్లు తోట సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఛైర్మన్‌ను సన్మానించిన కరీంనగర్ వాకర్స్ అసోసియేషన్

**సుల్తానాబాద్ అక్టోబర్ 27 (మనం న్యూస్):**పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్ ను వరంగల్, కరీంనగర్ జిల్లాల వాకర్స్ అసోసియేషన్, రైస్ మిల్ ప్రతినిధులు, సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 9వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారుసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు, పార్టీకి అండగా నిలిచిన వారికి రానున్న రోజుల్లో గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు తడక కుమారస్వామి, ఎల్లా గౌడ్, సుధాకర్ రావు, బూర జగదీశ్వర్ రెడ్డి ,గుడిపాటి రమణారెడ్డి ,కూరాకుల భారతి, కస్తూరి రాజు, రవి, కాంగ్రెస్ నాయకులు మేంగాని శ్రీను ,నాగుల కుమారస్వామి, పోచన్న,శ్రీగిరి సుదాకర్, టికే రాజు ,అపాల తిరుమ ల, నయీమ్, ఆసిఫ్, సలీం, మేరాజ్ ,బాబర్ ,తదితరులు పాల్గొన్నారు.

# నేర ఛేదనలో సాక్ష్యాధారాల సేకరణ కీలకం

- రైటర్లకు క్రైమ్ సీన్లో తీసుకునే చర్యలపై శిక్షణ కార్యక్రమం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్):** నమోదు అయిన ప్రతి కేసులలో పిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్,ఛార్జ్ షీట్ వరకు ఏవిధంగా చెయ్యాలి ఏఏ అంశాలు క్రోడికరించాలి,నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి, పంచనామా ఎలా చేయాలి, మొదలగు అంశాలపై ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో రైటర్స్ కి ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆదివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ప్రారంభించి దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ నేర చేదనలో సాక్షా ్యదారాలు సేకరించడం కీలకమని సాక్షా్యల వల్ల నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చని తెలిపారు. పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేసి కోర్టులలో నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సహజసిద్ధంగా ఏర్పాటు చేసిన నేరస్థలలు (హత్య సందర్భం, ఆత్మహత్య సందర్భం, నీటిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సందర్భం,విషము తాగి చనిపోయిన, కరెంటు షాకుతో చనిపోయిన,పాము కాటుతో చనిపోయిన) సందర్శించిన సమయంలో సాక్షాదారలు ఏ విధంగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏ వస్తువులుస్వాధీన చేసుకోవాలి,నేర స్థలంలో ఏఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి,ఫోరెన్సిక్ లైబరేటరీకి ఎలా పంపించాలి అనే అంశాలపై ఆయన సహజ సిద్ధంగా ఏర్పాటు చేసిన క్రైమ్ సీన్ లో రైటర్స్ ప్రత్యేక శిక్షణ ఇప్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీసీఆర్బీ సిఐ శ్రీనివాస్, పిసిఆర్ సిఐ మధుకర్, డీసీఆర్బీ ఎస్ఐ జ్యోతి, పోలీస్ స్టేషన్ల రైటర్స్ పాల్గొన్నారు.

## బాపురెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

**గంగాధర, అక్టోబర్ 27 (మనం న్యూస్):** గంగాధర మండ లం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన కొండం బాపు రెడ్డిని చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించారు. బాపు రెడ్డి గత రెండు నెలల క్రితం ప్రమాదవశాత్తు మోటార్ బైక్ పై నుం డి క్రింద పడగా కాలు ఫ్రాక్చర్ అయింది. సమాచారం తెలిసిన ఎమ్మెల్యే బాపురెడ్డిని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పురుమల్ల మనోహర్, కురి క్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాలా తిరుమల రావు, నాయకులు పడతపల్లి కిషన్, జాగరపు శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక బుచ్చయ్య, బొ ల్లాడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దం నగేష్, కర్ర బాపురెడ్డి, ఆల్ల విజేం దర్రెడ్డి, చిప్ప శ్రీనివాస్, పిట్టల మల్లేశం, మహేష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# క్రీడలతోనే బంగారు భవిష్యత్




- అదనపు కలెక్టర్ మోతీలాల్ సబవత్

**లక్షెట్టిపేట, అక్టోబర్ 27(మనం న్యూస్):** చదువుతోపాటు పిల్లలు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్ ఉంటుందని మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎం జె పి పాఠశాలలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ అండర్ 14, అండర్ 19 ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించి జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండాలని తెలిపారు. పట్టుదల, కృషితో ఎంతో ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని, స్పోర్ట్ మీట్ లో పాల్గొంటున్న విద్యార్థులందరూ ప్రతిభ కనబరచాలని కోరారు. క్రీడలలో భాగంగా గెలుపోటములు సహజమేనని, దీంతో నిరాశ చెందకుండా పట్టుదల కృషితో ముందుకెళ్లాలని సూచించారు.జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులను,ఉపాధ్యాయులు అనుసరించాల్సిన వ్యూహాలను, మూడు రోజుల పాటు కొనసాగే ఈ స్పోర్ట్స్ మీట్ ను పటిష్టమైన ప్రణాళికతో విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ రోనాల్ కిరణ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో జిల్లాస్థాయి ఆటల పోటీలలో సత్తా చాటాలని కోరారు. అనంతరం జిల్లాలోని విద్యార్థులందరికీ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుతూ మొదటగా వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎం జె పి పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ రోనాల్ కిరణ్ కుమార్, ఆర్ సి ఓ గోపీచంద్, డి సి ఓ శ్రీధర్, జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రిన్సిపల్ లు, పీడీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**వీణవంక-అక్టోబర్27(మనంన్యూస్):**మండలంలోని చల్లూరు గ్రామానికి చెం దిన వేముల సాగర్‌కు 60వేల రూపాయల ము ఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ,మల్ల న్నపల్లి గ్రామానికి చెందిన అమ్ముల కొమురమ్మకు ఒక లక్ష రూపాయల ఎల్ఓసి ,న ర్సింగ పూర్ గ్రామానికి చెందిన రాచర్ల కనకయ్య కు రెండు లక్షల యాభై వేల ఎల్ ఓసిని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచా ర్జి వొడితల ప్రణవ్‌బాబు ఆదివారం పంపిణీ చేశారు. ఈకార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం డి.సాహెబ్‌హుస్సేన్, నాయకులు పత్తి సమ్మిరెడ్డి,మండల గట్టయ్య,రాజయ్య, ఆలె మదు సూదన్,పోతరవేన సతీ ష్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్యామ్యాలతోనే అనుమతులు అంటున్న అక్బర్... ?

- కుప్పలు తెప్పలుగా నిలిచిపోయిన నిర్మాణ అనుమతులు
- ముడుపులు ముడితే అక్రమం కూడా సక్రమమేనా..?
- అక్రమాలపై చర్యలకు మీనమేషాలు లెక్కిస్తున్న టిపిఎస్
- ఫిర్యాదులను సైతం పట్టించుకోని వైనం

**రంగారెడ్డి, అక్టోబర్ 27(మనం న్యూస్) :** నిర్మాణ అనుమతులు పొందడానికి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వినియోగదారులు మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులువుగా అనుమతులు పొందాలని సదుద్దేశంతో మున్సిపల్ చట్టాన్ని ఏర్పాటు చేసింది గత ప్రభుత్వం. ఈ చట్టం ద్వారా పారదర్శకతతో పాటు అక్రమాలకు తావు లేకుండా అనుమతులు పొందేందుకు అమలు చేసిన చట్టానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నారు కొందరు మున్సిపల్ అధికారులు. అడిగినంత ముట్టజెప్పితే అక్రమాలను సైతం సక్రమంగా పూర్తి చేసుకునే వెసులుబాటుతో పాటు రక్షణ కూడా కలిపిస్తారు. ఒకవేళ అడిగినంత ఇవ్వకపోతే, నిర్మాణ అనుమతుల నిలిపివేయడం లేదా నిర్మాణ పనులను అడ్డుకోవడం ఇలా అనేక విధాలుగా ఇబ్బందులు సృష్టించి ముక్కుపిండి వసూళ్ళు చేసే అధికారులు ఎందరో... సరిగ్గా ఇదే కోవలోకి ఎల్బీ నగర్, హయత్ నగర్ సర్కిల్లకు టిపిఎస్ గా విధులు నిర్వహిస్తున్న అక్బర్ చెందుతాడని స్థానికులు పెదవి విరుస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... ఎల్బీ నియోజకవర్గం పరిధిలోని హయత్ నగర్ సర్కిల్ -3, ఎల్బీ నగర్ సర్కిల్ - 4 మొత్తంగా కలిపి 8 వార్డులకు కలిపి టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు అక్బర్. బాధ్యతలు స్వీకరించి దాదాపు రెండు నెలలే అవుతున్న తన పేరు వింటేనే అక్రమ నిర్మాణాధారుల గుండెల్లో రైలు పరిగెడుతుంది. నిర్మాణ అనుమతులు పొందాలన్నా అక్రమ నిర్మాణదారు నిర్మాణాలు సాగించాలాన్న కంటిమీద కును కులేకుండా చేస్తున్నాడు టిపిఎస్ అక్బ ర్. ఇదంతా చదివి తానేదో



నిజాయితీ గల అధికారని అనుకుంటే పొరపాటే... . అనుమతులు పొందాలన్నా అక్రమ నిర్మాణాలు సాగాలన్న అక్బర్ సార్ ఆమోదం తెలపాల్సిందే. తాను నిర్మాణాలకు ఆమోదించాలంటే తన అడి గినంత ముట్ట చెప్పాల్సిందే లేకుంటే తాను విధులు నిర్వహిస్తున్న సర్కిల్ పరిధిలో కనీసం ఇటుక కూడా పెట్ట లేనటున్నారు స్థానికులు. కనీసం ము గ్గురు టిపిఎస్లు ఉండా ల్సిన చోట కేవ లం ఒకరే ఉండడంతో తాను ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. నిలిచిపో యిన అనుమతులు.. ..సులభంగా నిర్మాణాల అనుమతులు పొంది, సక్రమ ంగా నిర్మాణాలు జరిగి ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా అంతా సవ్యంగానే సాగుతుంది. ఇదంతా కొన్నాళ్ళ ముందు వరకు, దాదా పు రెండు నెలల నుండి పరిస్థితు లు అందుకు భిన్నంగా మారింది. అను మతులు నిలిచిపోవడం, అక్రమాలు పెరిగిపోవడం, ప్రభుత్వా ఆదాయానికి భారీగా గండి పడడం ఇదంతా కేవలం టిపిఎస్ అక్బర్ వల్లనే అవుతుందని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తు న్నారు.సులభంగా రావాల్సిన అనుమతుల ను సంబంధంలేని సాకులతో జాప్యం కలిగిస్తున్నాడని, ఫిర్యాదులు చేసిన అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, కార్యాలయానికి వచ్చే వినియోగదారులు టిపిఎస్ తీరుపై మండిపడుతున్నారు. టిపిఎస్ అక్బర్ పై వస్తున్న ఆరోపణలకు అను గుణంగా... హయత్ నగర్, బి.యన్ రెడ్డి నగర్ నాగోల్ మనసురాబాద్ లిం గోజిగూడ చంపాపేట్ హస్తినాపురం వనస్థలిపురం వార్డులలో వెలు స్తున్నటువంటి అక్రమ షెడ్లు సెల్లార్లు అనుమతులు లేని నిర్మాణాలు పరిమి తికి మించిన అదనపు అంతస్తులు ఎందుకు సాక్షాత్కారమని స్థానికులు విమర్శిస్తున్నారు.₹ఫిర్యా దుదారులకి స్పందించని టిపిఎస్...₹హయత్ నగర్ ఎల్బీనగర్ సర్కిల్లోని అక్రమాలపై ఎన్ని ఫిర్యాదులు అందిన టిపిఎస్ మీనమేషాలు లెక్కిస్తారే తప్ప చర్యలు తీసుకోరని, అందుకు గల కారణం అక్రమ నిర్మాణదారులతో చేసుకున్న చీకటి ఒప్పందాలే కారణమని, అదే టీపీఎస్ అడిగినంత ఇవ్వకపోతే వెంటనే నిర్మాణం పనులు అడ్డుకొని చర్య లు చేపడతాడని స్థానికులు టిపిఎస్ తీరుని విమర్శిస్తున్నారు. కొన్ని నిర్మా ణాలను అడ్డుకోవడం, మరికొన్ని నిర్మాణాలను అడ్డుకోకపోవడం ఏంటని? అక్రమ నిర్మాణాల అన్నిటికీ చట్టం వర్తించిద లేదా చీకటి ఒప్పందం జరిగితే వర్తించదా అంటూ స్థానికులు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు. అవగా హన లేని టిపిఎస్, ఆగ్రహిస్తున్న దరఖాసుదారులు.భవన నిర్మాణ అనుమ తుల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల యొక్క సహనాన్ని టిపి ఎస్ అక్బర్ పరీక్షిస్తున్నాడు. దరఖాస్తు చేసుకొని రోజులు గడుస్తున్న ఇంకా అనుమతులు జారీ చేయకపోవడం ఏంటని దరఖాస్తుదారులు టీపీఎస్ అక్బర్ ను అడగగా పొంతలేని సమాధానం చెబుతూ దరఖాస్తుదారుల ఆగ్ర హానికి గురవుతూ, అక్రమార్జనపై ఉన్న అవగాహన అనుమతులను జారీ చేయడంపై లేదా అంటూ స్థానికులు టిపిఎస్ అక్బర్ తీరుపై తీవ్రంగా మం డిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని సమర్థత గల అధికారులను నియమించి అనుమతులు జారీ చేయడంపై జాప్యం జరి పిస్తున్న అధికారులపై విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని వినియోగదా రులతోపాటు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఖాళీగా ఉన్న పార్ట్ టైం పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్) :** తుంగతుర్తి మండల పరిధిలోని గిరిజన బాలికల కళాశాల మరియు పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు 2024 25 విద్యా సంవత్సరానికి తాత్కాలిక పార్ట్ టైం టీచర్ గా పని చేయుటకు అర్హులైన మహిళా అభ్య ర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డి శోభారాణి ఒక ప్రకటనలో తెలియజేశారు. జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్(1), పిజిటి ఇంగ్లీషు (1), టిజిటి మాథ్స్ (1), లలో అర్హులైన మహిళా అభ్యర్థులు బీఈడీతోపాటు టెట్లో అర్హత సాధించి ఉండాల న్నారు. అభ్యర్థులు సంబంధిత పీజీలో 55 శాతం మార్కులు, బిఈడి నందు సంబంధిత సబ్జెక్టు లో మెథడాలజీ కలిగి ఉండాలన్నారు ఆసక్తి గల అభ్యర్థు లు ఈనెల 29వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులను సమర్పించవలసినదిగా కోరుచున్నామని తెలియజేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర కీలకం

**పాల్వంచ, అక్టోబర్ 27( మనం న్యూస్ ):** శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజారక్షణకు పోలీస్ శాఖ కృత నిశ్చయంతో పనిచేస్తుందని పాల్వంచ డివిస్పి సతీష్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. అసాంఘిక శక్తుల పట్ల పోలీసులు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. నేటి సమాజంలో నేర ప్రవృత్తి పెరిగిందని, ఒత్తిడిని అధిగమించి సిబ్బంది విధి నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీస్ ధ్యేయమన్నారు. నేరాల కట్టడికి సబ్ డివిజన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధి పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేవ్ పార్టీపై సమగ్ర విచారణ జరగాలి

**హైదరాబాద్, అక్టోబర్ 27 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బంధువు రాజ్ పాకాల జన్వాడ ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీ జరిగినట్లు సంచలనంగా మారింది. ఈ వ్యవహారంపై కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన ఆదివారం బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడారు. రేవ్ పార్టీ ఎట్లా ఉంటుందో తెలియదు. కొకైన్ అంటే కూడా పేపర్ లో చదివి తెలుసుకున్నాని కిషన్ రెడ్డి అన్నారు. ఫామా హౌస్ లో రేవ్ పార్టీ జరిగిందో లేదో సమగ్రంగా విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరి ఫామ్ హౌస్ అయిన సీఎం బంధువు అయినా, మాజీ ముఖ్యమంత్రి బంధువు అయినా దర్యాప్తు జరపాలని, ఈ వ్యవహారంపై బీజేపీ స్టాండ్ ఇదేనని స్పష్టం చేశారు. మద్యం పర్మిషన్ లేకుండా లిక్కర్ సరఫరా చేశారని పోలీసులు చెప్పినట్లు స్మోలింగ్ వస్తుందని తెలిపారు.

# గద్దెనెక్కిచ్చిన గ్రామాలకి శఠగోపం

- టాక్సీల పేరా పేదలపై దోపిడీకి ప్రభుత్వం తెరలేపింది
- జిల్లాకో కాంట్రాక్టర్ అప్పజెప్పి అక్రమంగా సొమ్ము కాజేత
- ప్రజలను గందరగోళంలో నేట్టే ఎందుకు ప్రయత్నం
- తెలంగాణను బడా బాబులకు తాకట్టు పెట్టేందుకు కాంగ్రెస్ వ్యూహం
- పల్లె ప్రజల గుండెల్లో పొంగులేటి బాంబు
- కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్ అందించాం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి ధ్వజం



**హైదరాబాద్,అక్టోబర్ 27(మనం ప్రతినిధి) :** రోడ్లతో పాటు విద్యుత్ ని కార్పొరేట్లకు చేర్చే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోతుందని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ రోడ్లను బడబాబులకు కట్టబెట్టాలన్న కాంగ్రెస్ కుట్రతో సామాన్యులపై టాక్స్ భారం పెట్టేలా తీసుకున్న కాబినెట్ నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. కొరియా నుంచి వచ్చిన పొంగులేటి అన్నట్టుగానే మొదటి బాంబును గ్రామీణ ప్రజల గుండెల్లో దించాడని రూరల్ ప్రాంత రోడ్లన్నీ బడాబాబులకు కట్టబెట్టే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతుందని విమర్శించారు పూటకో మాట మాట్లాడుతూ ప్రజలను గందరగోళంకు గురి చేస్తున్నారని రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబు విధానాలే పాటిస్తున్నాడే తప్ప అభివృద్ధి గురించి ఆలోచన లేదని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్ ఇచ్చామని ఆరవై ఏండ్ల నిర్లక్ష్యాన్ని ఎండగట్టి.. కేవలం పదేండ్లలో తెలంగ్గాణ రాష్ట్రంలో అద్భుత ప్రగతి సాదించిన ఘనత గులాబి పార్టీదన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఓట్లతో గద్దెనెక్కి వారి పై బాంబులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ మరోమారు తన విషబుద్ధిని ప్రదర్శించిందన్నారు. ఈ నిర్ణయంతో అన్ని రంగాల ప్రజలు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో పాటు ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగామారబోతుందన్నారు. క్యాబినెట్ నిర్ణయం ప్రకారం ప్రైవేట్ కాంట్రాక్టర్లకు కట్టబెడితే ప్రజల పై మరింత భారం మోపినట్లయిద్దన్నారు. క్యాబినెట్ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని జిలాను కాంట్రాక్టర్లకు అప్పజెప్పి అక్రమ సొమ్మును వెనుకేసుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని తెలిపారు బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని మరోమారు గుర్తు చేశారు రాష్ట్రాన్ని దోచి బడాబాబులకు కట్టబెటాలని చూస్తున్న కాంగ్రెస్ కుట్రలను అడుగడుగునా ప్రజల్లో ఎండగడతామన్నారు. తెలంగాణ జనాల బతుకుల్లో చీకటి నింపే దుర్మార్గ ఆలోచన చేస్తున్న కాంగ్రెస్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తమ హయాంలోనే గ్రామాల నుండి పట్టణాలకు, పట్టణాల నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాలనుంచి రాజధానికి అనువైన కనెక్టింగ్ రోడ్లు వేశామన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే మూసీ దోపిడీ కుట్ర జరిగిందని. ఇప్పుడు రోడ్ల పై పడ్డారని.. రోడ్ల లానే విద్యుత్ ని కూడా కార్పొరేట్ల చేతుల్లో పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆర్టీసీ తో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆటో సోదరుల జీవితాలు మరింత దుర్భరంగా తయారవుతాయని రాష్ట్రం పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్తుందని వెల్లడించారు. ముందు ముందు ప్రపంచ బ్యాంకుకి అప్పగిస్తారేమోననే అనుమానం ప్రజల్లో నెలకొంది అన్నారు ఇళ్ల నుండి బయటకు వెళ్తే ఇక పై టాక్సులు కట్టాల్సిన దుస్థితి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తుందని, ఏ ప్రాతిపదికన రోడ్లు కేటాయిస్తారో పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇదే విధానం కొనసాగితే ఇక ఒక్కో జిల్లా ఒక కాంట్రాక్టర్ చేతుల్లోకి వెళ్తుందని, కాంగ్రెస్ కు మద్దతు పలికే మిత్రపక్షాలు ఒకసారి ఆలోచించాలని కోరారు దీని బి ఆర్ ఎస్ పార్టీగా అడ్డుకుంతామని, ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న హస్తం పార్టీ కుట్రపూరిత నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు.

# మూడు డీఏలను వెంటనే ప్రకటించాలి

- కేబినెట్ నిర్ణయాల పట్ల ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి
- పెండింగ్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలి
- టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీనివాస్




**జనగామ,అక్టోబర్ 27(మనం బ్యూరో) :** ఐదు వాయిదాల కరువు భత్యం (డిఎ) పెండింగ్ లో ఉండగా రాష్ట్ర క్యాబినెట్ ప్రస్తుతం ఒక్క వాయిదా డి ఎ మాత్రమే విడుదల చేయడం, పెండింగ్ బిల్లుల చెల్లింపు గురించి స్పష్టత ఇవ్వకపోవడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులంతా తీవ్ర అసంతృప్తితో ప్రభుత్వ సాచివేత వైఖరిని నిరసిస్తున్నారని టీపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మీడియా తోమాట్లాడుతూ ప్రభుత్వం పెట్టే ఖర్చులన్నీ పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డిఎ లకే ఆర్థిక పరిస్థితి ఆటంకం అవుతుందా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డిఎ విడుదల చేస్తామని, పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని, జిఒ 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పదినెలలుగా ప్రభుత్వంపై వత్తిడి చేయకుండా ఉద్యోగ ఉపాధ్యాయులు ఓపిక పట్టారు.పది నెలలు గడిచినా ఉద్యోగ ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదన్నారు.ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతుంది. గత ప్రభుత్వం మూడు వాయిదాల డిఎ బకాయి పడితే ఈ ప్రభుత్వం వచ్చాక మరో రెండు కలవగా మొత్తం అయిదు వాయిదాల డిఎ బకాయి పడింది. కనీసం ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం మూడు వాయిదాల డిఎ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్న సందర్భంలో కేవలం ఒక్క డిఎ మాత్రమే విడుదల చేయటం ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు.ప్రభుత్వం వెంటనే మూడు డి ఎ లు ప్రకటించాలని, సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న సాధారణ భవిష్య నిధి, రాష్ట్ర ప్రభుత్వ సాధారణ భీమా, సంపాదిత సెలవు, వైద్య ఖర్చులు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## జన్వాడ ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ వాడిన వారిని కఠినంగా శిక్షించాలి

- సిపిఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్

**చేవెళ్ల, అక్టోబర్ 27 (మనం న్యూస్) :** శంకర్పల్లి మండల పరిధిలోని జన్వాడ గ్రామానికి సంబంధించిన ఫామ్ హౌస్ లో కొంతమంది బడాబాబులు రేవ్ పార్టీ నిర్వహించి అందులో డ్రగ్స్ వాడడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, వారు ఎంతటి వారైనా ఉపేక్షించరాదని ప్రభుత్వాన్ని పోలీసు ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. మీడియాలో వస్తున్నట్టుగా రేవ్ పార్టీ నిర్వహించిన రాజు పాకాల పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని వారికి డ్రగ్స్ ఎక్కడి నుంచి సరఫరా అయ్యాయో పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని , నిందితులు ఎంతటివారైనా చట్ట ప్రకారం శిక్షించాలని అన్నారు . అలాగే చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు ఎంతమంది డ్రగ్స్ తీసుకున్నారో, ఎవరెవరికి పాజిటివ్ వచ్చిందో ఎంతమందిపై ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారో వెంటనే ఎఫ్ఐఆర్ కాపీ మీడియాకు విడుదల చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు.అలాగే ఎస్ఓటి పోలీసు లు దాడి చేసిన సమయ ంలో అక్కడి వీడియోలను వెంట నే విడు దల చేయాలని ఆ వీడియోలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరిని కూడా పోలీసులు గురించి అరెస్టు చేయాలని అన్నారు. జన్వాడకు కూతవే టు దూరంలో ఇక్ఫై ఐబీ ఎస్ విద్యాస ంస్థ కూడా ఉందని ఇలాంటి విద్యా సంస్థలు ఉన్నటువంటి పరిసర ప్రాంతాల లో ఫామ్ హౌస్లలో డ్రగ్స్, కొకైన్ లాంటివి దొరకడం దురదృష్టకరమని వాటిపై ప్రభుత్వం పోలీసు లు ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## సామాజిక సేవా దృక్పథంతో వినియోగదారులకు సేవలందించాలి


- మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం



**చేవెళ్ల,అక్టోబర్ 27(మనం న్యూస్) :** ప్రజల యొక్క, అవసరాలకు శుభకార్యాలకు పంక్షన్ హాల్ లు అందుబాటులో ఉండి ఉపయోగపడాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పేర్కొన్నారు.చేవెళ్ల మండలంలోని రామన్నగూడ గ్రామపంచాయతీ పరిధిలో చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణా రెడ్డి, కుమారుడు డాక్టర్ వైభవ్ రెడ్డి తన సొంత నిధులు వెచ్చించి తన తాత నామకరణంతో ఐదు గ్రామాల ప్రజలకు సౌకర్యార్థం ఫంక్షన్ హాల్ నీ నిర్మించి ఇచ్చారు. డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేఎస్ రత్నం హాజరై మాట్లాడుతూ పంక్షన్ హాల్ లు సామాన్యులకు అందుబాటు ధరలో ఉండి, ఉత్తమ సేవలందించాలని ఆయన కోరారు.ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ చిన్నా ,పెద్ద శుభకార్యాలు పంక్షన్ హాల్ లోనే జరుపుతున్నారని ఆయన అన్నారు.సామాజిక సేవా దృక్పథంతో, యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన సేవలందించి డాక్టర్ వైభవ్ రెడ్డి మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం వివిధ రాజకీయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన్వాడ ఫాం హౌస్‌లో రేవ్ పార్టీ

- కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 10లీటర్ల లిక్కర్ (7 బాటిళ్లు) స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ఓ వ్యక్తి కొకైన్ సేవించినట్లు సమాచారం



**చేవెళ్ల, అక్టోబర్ 27 (మనం న్యూస్) :** మరోసారి రేవ్ పార్టీ కలకలం రేపింది. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల.. జన్వాడలో ఫాంహౌస్‌పై సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడ రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫాంహౌస్‌లో శనివారం రాత్రి ఒక పార్టీ జరిగింది. భారీ శబ్దాలతో పార్టీ జరుగుతోందని సమాచారం అందడంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు.ఈ తనిఖీల్లో అది సాధారణ పార్టీ కాదని, రేవ్ పార్టీ అని తేలడంతో పోలీసులు మరింత లోతుగా తనిఖీలు చేపట్టారు. రేవ్ పార్టీలో 21 మంది పురుషులు, 14 మంది అమ్మాయిలు పాల్గొన్నారు. పార్టీలో డ్రగ్స్ వినియోగించినట్లు తేలింది. డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న ఓ వ్యక్తి బ్లడ్ శాంపిట్స్ టెస్ట్ చేయగా.. అతడు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. దీంతో అతడిపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. పార్టీలో పాల్గొన్న మరింత మందికి డ్రగ్ టెస్ట్‌లు చేస్తున్నారు. ఇందులో 10 లీటర్ల ఫారిన్ లిక్కర్(7 బాటిళ్లు) పట్టుబడింది.రాజ్ పాకాల ఫామ్ హౌస్ లో దొరికిన లిక్కర్ బాటిళ్లను ఎస్ ఓటి పోలీసులకు అప్పగించారు. పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

## సంతు సేవాలాల్ గిరిజన భవన్‌కు భూమి కేటాయించాలి



**హైదరాబాద్,అక్టోబర్ 27(మనం న్యూస్):** టెండర్ పూర్తి అయిన గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ భవన్ కు తుంగతుర్తి లో భూమి కేటాయించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వంలో అప్పటి స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తుంగతుర్తిలో కోటిన్నర రూపాయలతో గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ భవన్ మంజూరు చేయడం జరిగిందని టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేయడం జరిగిందని నూతన ప్రభుత్వం ఏర్పడి 10 నెలల కాలం పూర్తయిన తుంగతుర్తిలో స్థలం కేటాయించడంలో నిర్లక్ష్యం వహించడం వలన నిర్మాణం ప్రారంభం కావడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్థలం కేటాయించే విధంగా రెవెన్యూ అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి స్థానిక ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులకు అట్టి ప్రభుత్వ స్థలం కేటాయించే విధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, గిరిజన మాజీ ప్రజా ప్రతినిధులు వీరోజి నాయక్, నరేష్ ,పుణ్యానాయక్, శంకర్ నాయక్ , గాజుల యాదగిరి, మట్టపల్లి వెంకట్, చింతకుంట్ల మనోజ్, వీరు, రవి, వెంకన్న నాయక్, ఉప్పుల నాగమల్లు, మల్లేష్,మల్లికార్జున ,సాయికిరణ్ ,గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వేడుక చే(చూ)ద్దాం రండి..!

- నేడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు పిలుపు
- సర్వం సిద్ధం చేసిన శీనన్న అభిమానులు
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో హోరెత్తించేందుకు రెడీ
- వేడుకల వివరాలను వెల్లడించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం, అక్టోబర్ 27 (మనం న్యూస్):** ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... లెజండరీ లీడర్ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుకలను సోమవారం నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని ఊరువాడా సిద్ధం అయ్యింది. కాంగ్రెస్ నేతలు, పొంగులేటి అభిమానులు సేవా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబి రాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో ఉమ్మడి జిల్లాను హోరెత్తించేందుకు రెడీ అయ్యారు. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, హోర్డిం గ్లను పురవీధుల్లో ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాగా ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూ రు దయాకర్ రెడ్డి వెల్లడించారు.ఉదయం 09.00 గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాన్ని నిర్వ హిస్తామని దయాకర్‌రెడ్డి తెలిపారు. అనంతరం క్యాంపు కార్యాల యం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై ఖమ్మం ప్రధాన ప్రభుత్వాస్పత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఉదయం 10.30గంటలకు దానవాయిగూడెం, రామన్నపేట కాలనీల్లో రక్తదాన శిబిరం కొనసా గుతుందని పేర్కొన్నారు. 11.00గంటలకు ఖమ్మం రూరల్ మండ లం వరంగల్ క్రాస్రోడ్ లో రక్తదాన శిబిరం, 11.30గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, మధ్యాహ్నం 12.30గంటలకు ఖమ్మంలోని జీవనసంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్లో అన్నదాన కార్యక్రమాలు ఉ ంటా యన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శీనన్న జన్మదిన వేడు కల సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రాష్ట్రస్థాయి కబ డ్డీ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. రాత్రి 08.00 గంట లకు ముదిగొండ వెంకటాపురంలో అన్నదాన కార్యక్రమం ఉంటుం దని పేర్కొన్నారు. ఇవేకాక ఇంకా అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్ర మాలు కొనసాగుతాయని తెలిపారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని పొ ంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నా యకులు, కార్యకర్తలం దరూ ఆయా ప్రాంతాల్లో జరిగే వేడుకలు, సే వా కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

## నా రాజకీయ దిక్సూచి శ్రీనివాసరెడ్డి



**కారేపల్లి , అక్టోబర్27 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా ప్రజల జనహృదయనేత, రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నా రాజకీయ దిక్సూచి అని కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు, మైనార్టీ సెల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా అన్నారు. ఆదివారం కారేపల్లిలో ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో వైసీపీ నుంచి ప్రయాణం సాగిస్తున్నానని అన్నారు. ఎంపీగా ఉన్న సమయంలో రోడ్డు కావాలని అడిగిన ఒకే ఒక్క మాటతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన వ్యక్తి శీనన్న అన్నారు. తల్లి మృతి చెందిన సందర్భంలో పరామర్శకు వచ్చిన శీనన్న ఇకపైన నీకు, నీ కుటుంబానికి తల్లిదండ్రిలా నేనున్నాను అని భరోసా కల్పించిన మానవతావాది అన్నారు. తన రాజకీయ ప్రస్థానంతో పాటు కారేపల్లి గ్రామంలో పర్యటించిన ప్రతిసారి శీనన్న వెంటే ప్రయాణం చేశానని, ఆప్యాయంగా శ్రీనివాసరెడ్డి నోటి నుండి వచ్చే నవాబ్ సాబ్ అనే పిలుపుతో ఆయన మంచితనానికి బానిస అయ్యానని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో సస్పెండ్ అయ్యాననే బాధ కన్నా, శ్రీనివాస్ రెడ్డి మనిషిగా సస్పెండ్ అయ్యానని గర్వించానన్నారు. ఎవరికీ దక్కని ప్రాముఖ్యత అనేక సందర్భాలలో శ్రీనివాస్ రెడ్డి వద్ద దక్కిందని సంతోషాన్ని వెలిబుచ్చారు. ఎప్పటికీ శ్రీనివాస్ రెడ్డి రాజకీయ దిక్సూచిగా ఉంటారని పేర్కొన్నారు. ఎన్ని కష్టనష్టాలు, అవాంతరాలు ఎదురైనా శ్రీనివాస్ రెడ్డి అనే మహోన్నతమైన వ్యక్తిని విడిచి పెట్టేది లేదని గంటాపదంగా పేర్కొన్నారు. నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## ఉద్యమకారులికిచ్చిన హామీలను నెరవేర్చాలి

**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్తూపం దగ్గర ఆదివారం వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యమకారుడుకి 250 చదరపు గజాల స్థలాన్ని ఇస్తానని, అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని ,అమరవీరుల కుటుంబాలకు 25 వేల రూపాయల పెన్షన్‌ని ఇస్తానని హామీ ఇచ్చిందని, వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్ ,బచ్చల పద్మాచారి, రాచమల్ల ఉమా యాదవ్, లింగన్న బోయిన సతీష్, రెడ్డ బోయిన వరలక్ష్మి ,ఎస్ డి బురాన్, శ్రీనివాస్ నాయక్, ఆసిఫ్ ,పెళూరు విజయకుమార్ ,వసీం, నవీన్, కామని అనంతలక్ష్మి ,స్వరూప, ధనలక్ష్మి, యాక లక్ష్మి, జయ తదితరులు పాల్గొన్నారు

# కస్తూరిబాలో ఆడపిల్లలకు..రక్షణ ఏది..?




- విష పురుగులు వస్తే పరిస్థితి ఏంటి..
- ప్రహరీ లేక ఇబ్బందులు పడుతున్న పిల్లలు
- ప్రహరీ గోడ నిర్మించాలి : హెచ్‌ఎం శ్రీదేవి

**కరకగూడెం, అక్టోబర్ 28 (మనం న్యూస్):** ఆడపిల్లలకు రక్షణ అనేది లేకుండా పోయింది. కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వీరాపురం క్రాస్ వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాల కు రక్షణ అనేది లేకుండా పోయింది. 2017 జూన్ నెలలో ప్రారంభమైన పాఠశాల 300 మంది విద్యార్థులతో ప్రతి సంవత్సరం కలకలలాడుతూ ఉంటుంది. పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు విద్యనభ్యసిస్తూ ఉన్నారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆడపిల్లలకు నాణ్యమైన విద్య బోధనలు అందిస్తు



న్నారు. ప్రతి సంవత్సరం వార్షిక పరీక్షలలో మండల స్థాయి లో మొదటి స్థానంలో ఉంటూ పాఠశాల అడ్మిషన్లు కూడా పోటీ పెరిగింది అంటే ఆ పాఠశాల విద్యా విధానం అంత గొప్పగా ఉందని అర్థం. కానీ పిల్లలకు కల్పించాల్సిన రక్షణ మాత్రం ప్రభుత్వం కల్పించలేదు. మూడు అంతస్తులతో భవనం నిర్మాణం చేపట్టారు కానీ దానికి చుట్టుప్రక్కల ప్రహరీ గోడ రహదారిని మాత్రం ఏర్పాటు చేయలేదు. అర్ధరాత్రి ఏ విషపురుగు వస్తుందో అనే భయంతో అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆడపిల్లల పాఠశాల కావడంతో ఆకతాయిల ఆగడాలు కూడా అప్పుడప్పుడు పెరుగుతూనే ఉన్నాయి. 2023 లో మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు చేపట్టగా, సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి, పిల్లర్ గోతులు తీసి వదిలివేయడంతో వర్షాకాలం వాటిలో నీరు చేరి దోమల బెడద కూడా ఎక్కువగానే ఉంది. చుట్టుపక్కల బెల్ట్ షాపులు ఎక్కువగా ఉండటంతో పిల్లలకు



ఆకతాయిల నుండి ఏదైనా ప్రమాదం జరుగుతుందని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. మెట్ల కిందికి అప్పుడప్పుడు తేళ్లు విషపురుగులు వచ్చిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఉన్నత అధికారులు స్పం దించి తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని పాఠశాలకు రహదారి ఏర్పాటు చేయాలని పిల్లలు ఉపాధ్యాయులు కోరుకుంటున్నారు..

### ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేయాలి

### ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీదేవి

కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు శ్రీదేవి వివరణ అడగగా ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలకు రక్షణ అనేది లేకుండా పోయిందని, వారిని కంటికి రెప్పలా కాపాడుతున్నామని అన్నారు. అర్ధరా త్రి ఏ దొంగలు వచ్చినా విషపురుగులు వచ్చిన ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆమె అన్నా రు. 2023లో సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేసి వెళ్లారని ఉన్నత అధికారుల దృష్టికి అనే కసార్లు తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఇప్పటికైనా ఉన్న తాధికారులు స్పందించి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని అను కోరారు.

## కోటమైసమ్మ ఆలయంపై రాజకీయం చేస్తే సహించేది లేదు

**కారేపల్లి రూరల్ , అక్టోబర్27 (మనం న్యూస్):** కొలిచిన వారి కొంగు బంగారంలా నిలిచే సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయంపై రాజకీయాలు చేస్తే సహించేది లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆదివారం ఉసిరికాయల పల్లి గ్రామంలో పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఆలయ నిర్వహణ, అభివృద్ధి పట్ల భక్తులు పూర్తి నమ్మకం సంతృప్తిగా ఉన్న కారణంగానే ప్రతి సంవత్సరం (దసరా) విజయదశమి రోజున ఐదు రోజులపాటు పెద్ద జాతర జరుగుతుందన్నారు. అంతటి ప్రతిష్టాత్మకమైన దేవాలయంపై కొంతమంది కావాలని ఆలయ భూమిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ ఆలయం పూర్తిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉన్నదన్న విషయాన్ని మరిచి వాస్తవాలకు దూరంగా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. పేరు ప్రఖ్యాతలు కలిగి అతిపెద్ద జాతరగా పేరు ఉన్న కోట మైసమ్మ ఆలయం పర్యవేక్షణ దేవాదాయశాఖ అధికారులు కట్టుదిట్టంగా చేస్తూ ఉంటారని ఈ విషయాన్ని తెలియక ఆలయ ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ ఆలయం 2008 సంవత్సరం నాటికి అప్పటి తహశీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, విఆర్ఓ, రెవిన్యూ ల్యాండ్ సర్వేయర్ పర్యవేక్షణలో ఆనాటి సర్పంచ్, వరంగల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి, గ్రామస్తుల సమక్షంలో ఆలయానికి సుమారు ఎనిమిది ఎకరాల భూమిని సరిహద్దులతో అప్పజెప్పడం జరిగిందన్నారు. ఇది పూర్తిగా పారదర్శకంగా జరిగిన విషయం తెలియనీ కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఆలయం అన్ని విభాగాలలో అభివృద్ధి సాధిస్తూ ఉన్నదని, నీటి సమస్య, విద్యుత్ సమస్యలను అధిగమిస్తూ భక్తుల సౌకర్యార్థం సత్రాలు, మూత్రశాలలు, ఇతరతర సదుపాయాలని సమకూరుస్తూ ఆలయం తెలంగాణలో మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఆలయానికి సమకూరే ప్రతి ఆదాయం వనరులన్నీ పూర్తిగా దేవాదాయ ధర్మాదాయ



శాఖ ఆధీనంలో, పర్యవేక్షణలో జరుగుతున్న విషయం తెలియని కొంతమంది వ్యక్తులు, గ్రామస్తులు కాని వారు, ఈ ఆలయం పై దుష్ప్రచారం చేయడం వలన ఊరికి, ఆలయానికి చెడ్డ పేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పునరావృతం అయితే గ్రామస్తులుగా సహించేది లేదని పేర్కొన్నారు. కాగా ఇప్పటికే ఆలయం పై వస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ, ఆలయ ప్రతిష్టను కాపాడే ప్రక్రియలో భాగంగా సవివర విచారణకు ఆలయ ట్రస్ట్ బాధ్యుల పర్సా పట్టాభి రామారావు కోరనున్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ శంకర్ నాయక్, గుంపిడి నాగేశ్వర రావు, భూక్య మాన్ సింగ్, లకావత్ గోపీనాథ్, పొడుగు రమేష్, ఉండం కుమార్, రాం దాస్, రమేష్, హత్తి రామ గ్రామస్తులు పాల్గొన్నారు..

# సారూ.. మా పరిస్థితి ఏం కానూ...!!



- పొదెం వీరయ్య ముందు కాంగ్రెస్ కార్యకర్తల గోడు
- ఎంఎల్‌ఏ వెంకట్రావ్ తీరుపై ఫిర్యాదు
- బిఆర్ఎస్ నుండి వచ్చిన వారిదే హవా అంటూ ఆక్షేపన
- నవంబర్ 4న టిపీసిసి ఛీఫ్‌ను కలిసేందుకు ఏర్పాట్లు

**చర్ల, అక్టోబర్ 27 (మనం న్యూస్) :** పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చామన్న ఆనందం ఎక్కువ రోజులు మిగలలేదని కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొంటున్నారు. భద్రాచలం ఎంఎల్‌ఏ గా పోటీచేసిన పొదెం వీరయ్య ఎన్నికలలో ఓటమి చెందడంతో నిరాశకు లోనయిన కేడర్ కు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కొంత ఉపశమనం కలిగింది. వీరయ్య ఓటమిని జీర్ణించుకోలేకపోయిన కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులకు అధికారంలోకి వచ్చామన్న ఆనందంతో ఓటమి బాధను దిగమింగుకున్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు ఎంఎల్‌ఏలకు మంత్రి పదవులు దక్కాయి. దీంతో స్థానిక నాయకులు ఆయా మంత్రుల గొడుగు కిందకు చేరారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా పేరున్న భద్రాచలం బిఆర్ఎస్ ఎంఎల్‌ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో ఒక్కసారిగా భద్రాచలం నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. కాంగ్రెస్‌లోని రెవిన్యూ మంత్రి అనుచరులంతా ఎంఎల్‌ఏ అనుచరులుగా మారి ఆయన పర్యటనలకు హాజరవుతున్నా, పనులు మాత్రం బిఆర్ఎస్ నాయకులకే జరుగుతుండటంతో కాంగ్రెస్ పార్టీలో ముసలం రేగింది. బిఆర్ఎస్ నాయకులు ఎంఎల్‌ఏతో సత్సంబంధాలను కొనసాగిస్తూ తమ పనులు చక్కబెడుతుండటంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలలో ఆగ్రహం పెల్లిబికుతోంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంఎల్‌ఏ తెల్లం తమను పట్టించుకోకుండా బిఆర్ఎస్ నాయకులకు అదిక ప్రాదాన్యత నిస్తుండటంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఎంఎల్‌ఏ తీరుపై గుర్రుగా ఉన్నారు. కాంగ్రెస్ వారు తమకు ఓటు వేయలేదని, బిఆర్ఎస్ వారు ఓటు వేయడం వల్లనే తాను గెలిచానని అందుకే వారికి పనులు చేస్తున్నట్లు ఎంఎల్‌ఏ వాఖ్యానించినట్లు కాంగ్రెస్ నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. ఎంఎల్‌ఏ తీరుతో అసంతృప్తిగా ఉన్న కాంగ్రెస్ నాయకులు చర్ల పర్యటనకు వచ్చిన సందర్భంలో దూరంగా ఉంటున్నారు. ఇదిలా ఉండగా పదేళ్లు బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఇసుక ర్యాంపులను నిర్వహించిన వారికి కాంగ్రెస్ అదికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ ర్యాంపులు రావడంతో దానిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ప్రయత్నించారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సైతం బిఆర్ఎస్ వారికే ర్యాంపులు వస్తే ఇక తమ పరిస్థితి ఏమిటంటూ కాంగ్రెస్ నాయకులు మంత్రుల ముందు మొరపెట్టుకున్నారు. కాని ఫలితం దక్కలేదు ఎంఎల్‌ఏ, ఒక మంత్రి అండదండలతో బిఆర్ఎస్ నాయకులకే ఇసుక ర్యాంపు దక్కడంతో కాంగ్రెస్ నాయకులు భగ్గుమంటున్నారు. మరో వైపు ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్‌లో చిచ్చురేపాయి. పాత కాంగ్రెస్ వారు ఇచ్చిన లిస్ట్ లను కాదని ఎంఎల్‌ఏ బిఆర్ఎస్ నుండి వచ్చిన తన అనుచరులను నియమించారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదే జరిగితే ఊరుకునేది లేదని స్పష్టం చేస్తున్నారు. పదేళ్లపాటు పోరాటం చేసిన తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగడంపై తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఎం ఎల్ ఏ తీరుపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. నవంబర్ నాలుగవ తేదీన రెండు బస్ లలో కార్యకర్తలను హైదరాబాద్ తీసుకువెళ్లి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసేందుకు సిద్ధమవుతున్నారు. ఆదివారం చర్ల పర్యటనకు వచ్చిన రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, భద్రాచలం మాజీ ఎం ఎల్ ఏ పొదెం వీరయ్యను పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కలిసారు. ప్రస్తుతం తమకు పార్టీలో జరుగుతున్న అవమానాలను ఆయనకు వివరించారు. ఎంఎల్‌ఏ తమను పట్టించుకోవడం లేదని, బిఆర్ఎస్ వారికే ప్రాధాన్యతనిచ్చి తన వెంట తిప్పుకుంటున్నారని ఫిర్యాదు చేసారు. ఇదే పరిస్దితి కొనసాగితే త్వరలో జరగనున్న స్దానిక సంస్దల ఎన్నికలలో భారీమూల్యం చెల్లించాల్సి వస్తుందని తేల్చి చెప్పారు. తమకు అండగా ఉండాలని పొదెంకు విజ్ఞప్తి చేసారు. దీంతో ఆయన స్పందిస్తూ ఎవరూ అదైర్యపడవద్దని, మీ అందరికీ అండగా ఉంటానంటూ భరోసా కల్పించారు. అందరూ పార్టీని బలోపేతానికి కృషిచేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని నచ్చచెప్పారు.

## గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ పారిశుద్ధ్య పనులు చేపట్టండి

- దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగింకచొద్దు
- మున్సిపల్, గ్రామపంచాయతి శాఖల అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనం ప్రతినిధి):** దీపావళి పండుగ పర్వదినంగా కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, గ్రామాలను విద్యుత్ సౌకర్యంతోపాటు పారిశుధ్య నిర్వహణ విస్తృతంగా చేపట్టాలని, శ్మశానవాటికలో పారిశుద్ధ్యం, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్, గ్రామపంచాయతి, అగ్నిమాపక శాఖా అధికారులకు ఫోన్ ద్వారా తగు సూచనలు చేశారు. ప్రతి బస్తీలో, గ్రామంలో మరమ్మతులకు గురైన విద్యుత్ దీపాలను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చేపట్టణాలని, కొత్తగూడెం, మున్సిపల్ ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలు, సెంటర్ లైటింగ్ విధానాన్ని సరిచేయాలని, ప్రధాన రహదారిలో గ్రామాల్లో విద్యుత్ దీపాలను సరిచేయాలని, గామాల్లో, విధుల్లో విద్యుత్తుతోపాటు, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా మృతుల కుటుంబాలు పెద్దల పండుగ నిర్వహించుకునేందుకు వందలాదిగా స్మశానవాటికలు వెళతారని, స్మశానవాటికలు శుభ్రం చేసి విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేయాలని సూచించారు. అగ్నిమాపక అధికారులు ప్రమాదాల నివారణకు అప్రమొత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగిన ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

## గిరిజన సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం

- నవంబర్ 5న ఖమ్మంలో జరిగే గిరిజన సమ్మేళనం



**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్):** గిరిజన సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం కోసం అందరూ కృషి చేయాలని కేంద్ర పాలకులు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాల పై ఐక్యంగా పోరాడాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ కోరారు. ఆదివారం గిరిజన సంఘం 3 టౌన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం దుంగ్రోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంస్కృతి పరిరక్షణ హక్కులకై పోరాటం నినాదంతో నవంబర్ ఐదు న ఖమ్మంలో భారీ గిరిజన సమ్మేళనం జరుగుతుందని వేలాదిగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమం అభివృద్ధి కొరకు ఐటిడిఎ నో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఇల్లు లేని గిరిజన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మొదటి దశలో మంజూరు చేయాలని అన్నారు. ఖమ్మంలో జరుగు గిరిజన సమ్మేళనంకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ నాయక్, బాదావత్ సురేష్, లాకావత్ బాలు, దేవత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెగా మెడికల్ క్యాంపుని ప్రారంభించిన ఎమ్మెల్యే

**భద్రాచలం, అక్టోబర్ 27 ( మనం న్యూస్):** భద్రాచలం అన్నపూర్ణ ఫంక్షన్ లో బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపుని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కోరకు బిగ్ టివి, సూర్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఐటిసి కాంట్రాక్టర్ పాకల దుర్గ ప్రసాద్ సహకారంతో ఉచితంగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.భారీ సంఖ్యలో ప్రజలు , పిల్లలు ఈ మెడికల్ క్యాంపుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటిసి కాంట్రాక్టర్ పాకల దుర్గ ప్రసాద్, మండల సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, ఎండి జిందా, యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

# బస్సు యజమానులుగా డ్వాక్రా మహిళలు

**ఖమ్మం, అక్టోబర్ 27 (మనం బ్యూరో):** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన బస్ స్టాప్ షెల్టర్, స్త్రీ టి స్టాల్, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించారు. ఇందిరా మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి ముచ్చటించారు. మహిళా సంఘాలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు, వడ్డీ లేని రుణాలతో ఎటువంటి వ్యాపారాలు చేస్తున్నారు, లాభసాటిగా నడపడానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు బంద్ చేశారని, ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళలకు మరో సారి వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పున: ప్రారంభించామని అన్నారు. వడ్డీ లేని రుణాలపై మహిళా సంఘాలకు సమాచారం అందించాలని, వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని, మహిళా సంఘాల దగ్గర వసూలు చేయడానికి వీలు లేదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో మాదిరిగా మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వయం మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీనివల్ల మహిళలు కొంత ఆదాయం సంపాదించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నదని అన్నారు. మహిళలను మహాలక్ష్మిగా కొలుస్తామని, స్త్రీలను గౌరవించుకునే విధంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 48 గంటల్లో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, టికెట్ ఖర్చులను ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా 400 కోట్ల రూపాయల ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం చెల్లిస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళలచే ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇండ్లలో వినియోగించే గ్యాస్ సిలిండర్ కు సబ్సిడీ పై 500 రూపాయలకే సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బాగు పడుతుందని ప్రభుత్వం భావించి వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టిందని అన్నారు. మహిళలకు అందించే రుణాలతో వ్యాపార యూనిట్లను ఏర్పాటు చేయడం వల్ల మంచి లాభాలు వస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు 20 వేల కోట్ల పైగా వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇప్పించడం జరుగుతుందని, రాబోయే 5 సంవత్సరాల్లో లక్ష కోట్లు అందిస్తామని దీనికి పూర్తి స్థాయిలో ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాలతో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేయాలని, దీనికోసం అవసరమైన శిక్షణ, తోడ్పాటును కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గ పరిధిలో మహిళలకు ప్రత్యేకంగా చిన్న, చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, స్థలాల ఎంపిక జరుగుతుందని, అక్కడ రోడ్లు, కరెంట్, డ్రైన్ మొదలగు మౌళిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే పరికరాలకు మార్కెట్ కూడా ప్రభుత్వమే కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళల నుంచి ప్రతిపాదనలు వస్తే మరో ఐదు వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా అందించాలని ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ సిబ్బంది ప్రభుత్వ లక్ష్యాలను అర్థం చేసుకొని గ్రామస్థాయి వరకు తీసుకొని వెళ్లి ప్రతి గ్రూపు సభ్యులకు అర్థమయ్యేలా వివరించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ మహిళల అభివృద్ధి ఉండాలని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆర్టీసీకు లాభాలు వస్తున్నాయని, కొత్త బస్సులు అవసరం అవుతున్నాయని, మహిళా సంఘాల సభ్యుల గ్రూప్‌ల ద్వారా బస్సులు కొనుగోలు చేసి, కొనుగోలుకు ప్రభుత్వమే రుణాలు అందజేసి, అట్టి బస్సులు ఆర్టీసీకు అద్దెకు ఇచ్చే ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో కూడా మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని అన్నారు. మధిరలో ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వానికి ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళలకు ఆదాయం సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో వ్యవసాయ ఆధారితం అధికంగా ఉంటారని, మన దగ్గర పండే పంటలకు అనుగుణంగా చిన్న, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు తయారు చేస్తున్నామని, ఇందులో కూడా మహిళలను భాగస్వామ్యం చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో మహిళా సంఘాల సభ్యులచే మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీని వల్ల 14 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. మన జిల్లాలో స్త్రీ టీ స్టాళ్లను బస్టాండ్, రైల్వే స్టేషన్ మొదలగు జనసంచారం గల ప్రదేశాలలో ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని మాట్లాడుతూ, ప్రభుత్వ తోడ్పాటుతో మహిళా సంఘాలు బలపడి, ఆర్థిక పరిపుష్టిని సాధిస్తాయన్నారు. జుజ్జుల్ రావుపేటకు చెందిన రాణి, తమకు చెందిన భూమిలో 6 లక్షల రుణం తీసుకొని, చేపల, రొయ్యల చెరువు, పాడి, గొర్రెల పెంపకం, సేంద్రీయ వరి, కూరగాయల సాగు, నాటు కోళ్ళ పెంపకం తదితరాలు చేపట్టి, నెలకు సుమారు 2 లక్షలు సంపాదిస్తున్నట్లు, మరో నలుగురికి పని చూపి, ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబాలను వీధుల్లోకి లాగి.. శిఖండీ రాజకీయాలు చేయొద్దు

- సీఎం రేవంత్‌కు దాసోజు శ్రవణ్ హితవు




**హైదరాబాద్, అక్టోబర్ 27 :** కొండను తవ్వితే సీఎం రేవంత్ రెడ్డికి చివరకు ఎలుక కూడా దొరుకలేదు అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ అన్నారు. రాజ్ పాకాల తన కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి విందు చేసుకుంటుంటే, 300 మంది పోలీసులతో వాళ్ల ఇంటిపై దాడి చేసి, ఆ విందును రేవ్ పార్టీగా చిత్రీకరించడం, వాళ్లుంటున్న ఇంటిని ఫామ్హౌస్గా చూపించడం, పైగా ఆ విందును కేటీఆర్కు అంటగట్టడం రేవంత్ రెడ్డి నీచ రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. డ్రగ్స్ అంటూ, రేవ్ పార్టీ అంటూ తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజా సమస్యలను అలాగే ప్రభుత్వ అవినీతిని మరుగున పెట్టేందుకు చిల్లర ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుల కుటుంబసభ్యులను, వాళ్ల వ్యక్తిగత జీవితాలను రాజకీయాల్లోకి లాగుతూ, ముఖ్యమంత్రి హోదాను కించపరుస్తున్నారని మండిపడ్డారు. ఇవే ప్రభుత్వ ప్రాధాన్యతలు అన్నట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తుండటం ఆయన కురుచ మనస్తత్వానికి, ఆయన నమ్ముకున్న చిల్లర రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. సందట్లో సడేమియా లెక్క కొంతమంది కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు అవివేకంతో కేటీఆర్, ఆయన కుటుంబసభ్యులపై పనికిరాని ఆరోపణలు చేస్తున్నారని దాసోజు శ్రవణ్ అన్నారు. పనికిరాని ఆరోపణలు చేస్తూ శునకానందం పొందుతున్నారని విమర్శించారు. చేతనైతే ప్రజా సమస్యలపై పోరాడండి.. కానీ కుటుంబ సభ్యులను వీధుల్లోకి లాగి శిఖండి రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు.

# శుద్ధపూసలా మాట్లాడుతున్న కడియం శ్రీహరి

**హైదరాబాద్, అక్టోబర్ 27 :** బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరిపై మాజీ మంత్రి తాటికొండ రాజయ్య నిప్పులు చెరిగారు. స్థాయిని మరిచి బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని కడియం శ్రీహరికి తాటికొండ రాజయ్య వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్లో మాజీ మంత్రి తాటికొండ రాజయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్ లపై కడియం శ్రీహరి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు.కడియం శ్రీహరి శుద్ధపూసలా మాట్లాడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కడియం శ్రీహరి రాజకీయ వ్యభిచారిలాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ ఎమ్మెల్యే పదవితోపాటు డిప్యూటీ స్పీకర్ పదవికి సైతం కేసీఆర్ రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీ స్థాపించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పలు సందర్భాల్లో ఎమ్మెల్యే, ఎంపీ పదవులకే కాదు.. కేంద్ర మంత్రి పదవికి సైతం కేసీఆర్ రాజీనామా చేశారన్నారు. కడియం శ్రీహరి ముందు బెంచి నుండి వెనుక బెంచిలో కూర్చునే స్థాయికి వచ్చారన్నారు. అలాంటి కడియం శ్రీహరి.. తనకు ఫిరాయింపు చట్టాలపై గౌరవం ఉందని చెప్పడం సిగ్గుచేటుగా ఉందన్నారు. 1994 లో కడియం శ్రీహరికి ఎమ్మెల్యే అయ్యే నాటికి డొక్కు స్కూటర్ మాత్రమే ఉండేదని గుర్తు చేశారు. అలాంటి కడియం శ్రీహరిని ఎన్టీఆర్ పిలిచి.. ఎమ్మెల్యే చేసి మంత్రిని చేశారన్నారు. అయితే కడియం శ్రీహరి.. నాడు ఎన్టీఆర్కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుతో జత కట్టారని పేర్కొన్నారు. సాంఘీక సంక్షేమ శాఖా మంత్రిగా చేసి కడియం కుబేరుడు స్థాయికి చేరారన్నారు. మంత్రిగా కడియం శ్రీహరి 8 శాతం కమీషన్ తీసుకున్నారని గుర్తు చేశారు. శ్రీహరి కుమార్తె ఎంపీ కావ్య, అల్లుడు నజీర్ హాంకాంగ్, సింగపూర్లో సైతం భారీగా ఆస్తులు కొనుగోలు చేశారన్నారు. చంద్రబాబు హయాంలో విద్యాశాఖ మంత్రిగా ఒక్కో డీఈఓ పోస్టును రూ. 2 కోట్లకు కడియం శ్రీహరి అమ్ముకున్నారని తాటికొండ రాజయ్య ఆరోపించారు. ఒక్కో హైడల్ ప్రాజెక్టులో కడియం రూ. ఐదు కోట్లు తీసుకున్నారు చెప్పారు. ఇక కడియం శ్రీహరి దేవాదుల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పని చేశారని తెలిపారు. కడియం శ్రీహరికి దళిత దొరగా పేరు పెట్టారని గుర్తు చేశారు. 1999లో ఒక్కో ఓటుకు కడియం శ్రీహరి రూ. 500 ఇచ్చి తనపై గెలిచారన్నారు. ఒక పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి వేరే పార్టీలో చేరితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కడియం శ్రీహరిని తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరానని ఈ సందర్భంగా తాటికొండ రాజయ్య గుర్తు చేసుకున్నారు. కడియం శ్రీహరి పదవుల్లో ఉండి పార్టీలు మారారన్నారు. తనపై లేని పోనివి చెప్పి కడియం శ్రీహరి తన డిప్యూటీ సీఎం పదవిని లాక్కున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను 12 సంవత్సరాలుగా స్టేషన్ ఘన్పూర్లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేశానన్నారు. కేసీఆర్ను కడియం శ్రీహరి నమ్మకద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీహరి బ్లాక్ మెయిల్ చేసి తన బిడ్డకు ఎంపీ టిక్కెట్ ఇప్పించుకున్నారని విమర్శించారు. కేసీఆర్ ఎంపీ టిక్కెట్ ఇచ్చి పార్టీ ఫండ్ ఇచ్చిన తర్వాత కడియం శ్రీహరి పార్టీ మారారన్నారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశాడని ప్రశ్నించారు. కడియం శ్రీహరిని కేసీఆర్ ఎంపీ, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారన్నారు. కడియం శ్రీహరి అభివృద్ధి నిరోధకుడగా అభివర్ణించారు. స్టేషన్ ఘన్పూర్కు టెక్స్టైల్ పార్క్, డిగ్రీ కళాశాల రాకుండా చేశారని కడియంపై మండిపడ్డారు. అలాగే స్టేషన్ ఘన్పూర్ను మున్సిపాలిటీ కాకుండా అడ్డుకున్నారన్నారు. కడియం శ్రీహరి ఎప్పుడు గెలిచినా తక్కువ మెజారిటీతో గెలిచారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాఫ్ అయిందని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలను అటకెక్కించారని చెప్పారు. రేవంత్రెడ్డికి కడియం శ్రీహరి వంత పాడుతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోతుందని కడియం శ్రీహరి గతంలో పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటికొండ రాజయ్య గుర్తు చేశారు.

# కన్న కళలు మంటల్లో దగ్ధం

**జనగామ, అక్టోబర్ 27 (మనం బ్యూరో):** ఒకప్పుడు సైకిల్‌పై బట్టల వ్యాపారం చేస్తూ అంచలంచెలుగా ఎదిగి జనగామ జిల్లా కేంద్రంలోని కనివిని ఎరుగని రీతిలో షాపింగ్ మోల్స్ నెలకొల్పి పేద బడుగు బలహీన వర్గాలకు అత్యంత సౌకర్యవంతమైన ధరలకు అమ్మకాలు చేపడుతూ ఎన్నో రోజులుగా కన్న కళలు కళ్ళ ముందే మంటల్లో తగలబడి పోతుంటే ఏమి చేయని పరిస్థితి వారిది, జనగామ జిల్లా కేంద్రంలోని విజయ షాపింగ్ మాల్, శ్రీ లక్ష్మి షాపింగ్ మాల్స్ ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ అయి మంటలు ఎగిసి పోవడంతో షాప్‌లో ఉన్న దుస్తులు అంటుకుని భారీ మంటలు ఎగిసిపడ్డ సంఘటన జనగామ జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ప్రధాన రోడ్డులో ఉన్న విజయ షాపింగ్ మాల్ లో చిన్నగా పొగలు వస్తుంటే అది చూసిన స్థానికులు పోలీసులకు అటు షాపింగ్ మాల్ యజమానులకు సమాచారం అందించారు. పోలీస్ శాఖ అప్రమత్తమై అగ్నిమాపక దళ సిబ్బంధికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని అగ్నిమాపక నివారణ యంత్రాలతో వాటర్ కొట్టడం ప్రారంభించినా మంటలు ఎగిసిపడుతూనే ఉన్నాయి. అగ్నిమాపకదల సిబ్బంది ఏం చేయలేక పోయారు. దీంతో పరిస్థితి విషమించడంతో హనుమకొండ భువనగిరి ఆలేరు పాలకుర్తి స్టేషన్ఘన్పూర్ కేంద్రాల నుండి అగ్నిమాపక నివారణ యంత్రాలను తెప్పించి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ మంటలు భారీగా ఎగిసిపోవడంతో జనగామ ప్రజలు కొలిక్కిపడ్డారు. ఈ సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి, మంటలు ఎగిసిపడడంతో పక్కనే ఉన్న శ్రీ లక్ష్మి షాపింగ్ మాల్ లో మంటలు చెలిరేగి పూర్తిగా దగ్ధమైంది. ఇటువైపు ఉన్న ఎస్సార్ బ్రదర్ షాఫ్ పూర్తిగా అంటుకుని పక్కనే ఉన్న ఎస్బిఐ బ్యాంక్లోకి మంటలు చేరే ప్రమాదం ఉందని తెలుసుకొని పోలీసులు యిటు అగ్నిమాపక సిబ్బంది పూర్తిగా అలర్ట్ అయి 9 గంటల శ్రమించి ఇటు బ్యాంకుకు అటువైపు ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంకు ఏమి కాకుండా నివారణ చర్యలు చేపట్టారు. దీంతో జనగామ ప్రజలు ,పక్కనున్న షాపింగ్ మాల్ యాజమాన్యులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. 10 గంటల పాటు మంటలు ఎగిసి పడడంతో షాపింగ్మాల్‌లో ఉన్న దుస్తులు అంటుకుని కోట్ల నష్టం వాటిల్లడం ఇదంతా కళ్ళ ముందే జరుగుతుంది అయినా ఎవరు ఏం చేయలేకపోయారు. దీంతో మూడు షాపులు దగ్ధం కావడంతో 10 కోట్ల రూపాయల ఆస్తి నష్టం తో పాటు షాపింగ్ మాల్స్ నిర్వహిస్తున్న కాంప్లెక్స్ పూర్తిగా నేలమట్టం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నడూ చూడని భారీ ప్రమాదం అక్కడక్కడ చిన్న ప్రమాదాలు జరిగిన వాటిని వార్తల్లో చూసామే తప్ప కనులారా ఇంత పెద్ద భారీ ప్రమాదం చూడడం కళ్ళముందే షాపింగ్ మాల్స్ దగ్ధమవుతుంటే అయ్యో పాపం అంటూ కన్నీరు మున్నీరయ్యారు జిల్లా ప్రజలు.కన్నీరు మున్నీరవుతున్న బట్టల షాపు యాజమానులుజనగామ జిల్లా కేంద్రానికి చెందిన భోగ కైలాసం, భాస్కర్ ఎస్ ఆర్ బ్రదర్స్ శ్రీనివాస్ ఎన్నో రోజులుగా కష్టపడి సంపాదించుకున్న ఆస్తి మొత్తం కళ్ళముందే దగ్ధమవడంతో కన్నీరు మున్నేరుగా విలపిస్తూ ఏమి తోచని స్థితిలో రోడ్డున పడ్డారు. షాపింగ్ మాల్స్‌లో పనిచేసే వారితో సహా కుటుంబ సభ్యులంతా చూస్తుండగానే 30 సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన ఆస్తి మొత్తం బూడిధ పాలు అయిందని ఆవేదన చెందారు. ఇంత పెద్ద ఆస్తి నష్టం జరగడంతో, యాజమానులను ప్రభుత్వాలు ఆదుకోవాలని పలువురు రాజకీయ నాయకులు డిమాండ్ చేశారు.




## ఆగని 'విమాన' బెదిరింపులు.. 14 రోజుల్లో 350 ఘటనలు

**ఢిల్లీ, అక్టోబర్ 27 :** విమాన బెదిరింపులను కేంద్ర ప్రభుత్రం తీవ్రంగా పరిగణిస్తున్నప్పటికీ ఈ తరహా ఘటనలు మాత్రం ఆగడం లేదు. తాజాగా ఆదివారం కూడా 50 విమానాలకు బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. దీంతో గడిచిన 14 రోజుల్లో మొత్తంగా 350కిపైగా విమానాలు ఈ తరహా బెదిరింపులు ఎదుర్కొన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. తమ సంస్థకు చెందిన 15 విమానాలకు ఆదివారం బెదిరింపులు వచ్చినట్లు ఆకాశ ఎయిర్లైన్స్ వెల్లడించింది. వాటికి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తర్వాత సర్వీసులు కొనసాగాయని పేర్కొంది. వీటితోపాటు ఇండిగోకు చెందిన 18 విమానాలకు, 17 విస్తారా విమానాలకు ఇటువంటి మెసేజ్లు వచ్చినట్లు సమాచారం. ఇలా మొత్తంగా ఆదివారం ఒక్కరోజే 50 విమానాలకు బెదిరింపులు రావడం గమనార్హం. ఇదిలాఉంటే, కొన్నిరోజులుగా భారత్కు చెందిన విమానాలకు బూటకపు బాంబు బెదిరింపులు పెరగడంతో సామాజిక మాధ్యమ వేదికలకు కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ తరహా బెదిరింపుల్లో అధిక భాగం సామాజిక మాధ్యమాల ద్వారా వస్తుండటంతో కేంద్రప్రభుత్వం ఈ చర్యలకు ఉపక్రమించింది. వీటి వెనుక ఉన్న వ్యక్తులపై కఠినచర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మరోసారి స్పష్టం చేశారు.

## ఉద్యోగులకు రిటైర్మెంట్ డబ్బులు చెల్లించాలి : హరీష్‌రావు

**సిద్దిపేట, అక్టోబర్ 27 :** కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్డ్ అయిన 6000 మంది ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ డబ్బులు చెల్లించడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ మూడేళ్ల తర్వాతే చెల్లిస్తామని అనడం దుర్మార్గమని మండి పడ్డారు. సిద్దిపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసి పదవీ విరమణ పొందిన మన్మోహన్ వీడ్కోలు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. ఒక డీఏ మాత్రమే ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగులను రేవంత్ ప్రభుత్వం నిరాశపరిచిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 15 డీఏలను ఉద్యోగులకు ఇచ్చామని గుర్తుచేశారు. డీఏలు రెండు వస్తాయేమో అనుకుంటే.. కేవలం ఒక్క డీఏ మాత్రమే ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులను నిరాశపరిచిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 15 డీఏలను ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చామని హరీష్‌రావు స్పష్టం చేశారు. అనంతరం సిద్ధిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆ ర్ఎఫ్ చెక్కులను హరీష్‌రావు పంపిణీ చేశారు.

## ఉత్కంఠ రేపుతోన్న యూఎస్ అధ్యక్ష ఎన్నికల పరిణామం

**అమెరికా, అక్టోబర్ 27 :** ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికలు చాలా భిన్నంగా నడుస్తున్నాయి. గత 50 ఏళ్లలో ఎప్పుడూ లేనంత ఆసక్తికరంగా ప్రస్తుత ఎన్నికలు కనిపిస్తున్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో మెజార్టీ ఎవరికి లభిస్తుంది? ఎన్నిక ఎవరికి అనుకూలంగా ఉంటుందనే విషయాలు సర్వేల ద్వారా ఈజీగా తెలిసేది. ఈసారి మాత్రం ఇరువురు అభ్యర్థులు గెలిచే ఛాన్స్‌లు 50-50గా కనిపిస్తున్నాయి. తుది ఫలితం అంచనాలకు అందని పరిస్థితి. రిపబ్లికన్ పార్టీ నుంచి ట్రంప్ బరిలోకి దిగితే డెమొక్రాట్ పార్టీ నుంచి ప్రస్తుత దేశ ఉపాధ్యక్షురాలు కమలా హారీస్ పోటీకి సై అన్నారు. ట్రంప్ ఆల్రెడీ ఒకసారి అధ్యక్షుడిగా పనిచేశారు. ఏ యుఎస్ అధ్యక్షుడైన కనీసం రెండు పర్యాయాలు పనిచేస్తారు. కానీ ట్రంప్ ను వెంటనే దించేశారు. అయితే ఇలాంటి అవమానకరమైన ఓటమిని చవిచూసినా సరే మళ్లీ ప్రెసిడెంట్ అవ్వాలని ఆశిస్తున్నారు. ఇక కమలా హారీస్ తొలిసారి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు. ఆమె బలమైన పోటీనే ఇస్తున్నారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ఒకరికొకరు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. ఇద్దరికీ ఒకే విధమైన రెస్పాన్స్ వస్తోంది. ట్రంప్ పై కమలా గెలుస్తారా అనే సందేహం ఇప్పుడు ఎవరిలో లేదు ఆమె గెలవచ్చు అని చాలామంది భావిస్తున్నారు మరి కొంతమంది ట్రంప్ మళ్లీ ఈసారి విజయ బావుటా ఎగరవేస్తారని భావిస్తున్నారు. ఈసారి యూఎస్ ప్రెసిడెంట్ ఎలక్షన్ రిజల్ట్ నరాలు తెగే ఉత్కంఠ నడుమ వెలువడే అవకాశం ఉంది. పోలింగ్ తేదికి ఇంకా కేవలం 10 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇప్పుడు చాలా సర్వేలు ఫలితాలను వెల్లడిస్తున్నాయి. అన్ని సర్వీస్ అన్ని సర్వేలలో కమలా ట్రంప్ దాదాపు సమానమైన ఓటింగ్ పర్సంటేజ్ అందుకుంటున్నారు. సీఎన్ఎన్ నిర్వహించిన తుది పోల్‌లో ట్రంప్.. హారిస్ లకు ఇరువురికి 47 శాతం ఓట్లు వచ్చాయి. న్యూయార్క్ టైమ్స్, సియానా కాలేజ్ చివరి పోల్లో ఇద్దరు అభ్యర్థులకు సమాన మద్దతు ఉందని, 48 శాతం మంది ఓటర్లు ఒక్కొక్కరికి మద్దతు ఇస్తున్నారని తేలింది. ఫైనాన్షియల్ టైమ్స్, యూనివర్శిటీ ఆఫ్ మిచిగాన్ రాస్ స్కూల్ ఆఫ్ బిజినెస్ చేసిన మరో సర్వేలో 44 శాతం మంది ట్రంప్కు సపోర్ట్ ఇవ్వగా, 43 శాతం మంది హారిస్కు ఓట్లు వేస్తామని తెలిపారు. ఫైవ్ థర్టీఎయిట్ నుండి జరిపిన పోల్ వారి ట్రాకర్లో హారిస్ 1.7 శాతం ఆధిక్యంలో ఉన్నట్లు చూపించింది. జార్జియా, మిచిగాన్, అరిజోనా, పెన్సిల్వేనియా, నార్త్ కరోలినా, విస్కాన్సిన్, నెవాడా వంటి కీలక రాష్ట్రాలలో రేసు గట్టిగా ఉంది. హారిస్ తన చివరి ప్రచార ప్రయత్నాలలో మహిళలు, పిల్లల హక్కులపై దృష్టి సారిస్తుండగా, ట్రంప్ అక్రమ వలసలను లక్ష్యంగా చేసుకున్నారు. అతను దాని గురించి బలమైన ప్రకటనలు చేస్తున్నాడు, ఇతర దేశాలు తమ 'చెత్త'న్యు.ఖీ.కు పంపుతున్నాయని సూచిస్తున్నాయి. టెక్సాస్తో సహా 14 రాష్ట్రాల్లో అబార్షన్ నిషేధించబడింది. హారిస్ ఈ నిషేధాలను రద్దు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మొత్తానికి ఈ ఎన్నికల పరిణామం చాలా ఉత్కంఠ రేపుతోంది.

## యూట్యూబర్ జంట అనుమానాస్పద మృతి

**తిరువనంతపురం, అక్టోబర్ 27 :** కేరళలో యూట్యూబ్ జంట మృతి సంచలనంగా మారింది. కేరళోని పరస్సాల పట్టణంలోని వారిని నివాసంలో ఆదివారం శవాలుగా కనిపించారు. పోలీసులు దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తున్నారు. వీరిద్దరు కనిపించకపోవడంతో ఇరుగుపొరుగు వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. పరస్సలా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెల్వరాజ్ (45) ఉరి వేసుకుని మృతి చెందగా, అతని భార్య 40 ఏళ్ల ప్రియ మృతదేహం బెడ్‌పై కనిపించింది. ప్రాథమిక విచారణ ప్రకారం.. రెండు రోజుల క్రితమే మరణాలు సంభవించాయని తెలుస్తోంది. సెల్వరాజ్ (45), అతని భార్య ప్రియ (40) అనే దంపతులు 'సెల్లు ఫ్యామిలీ' అనే యూట్యూబ్ ఛానెల్ని నడుపుతున్నారు. వారి ఛానెల్కు దాదాపుగా 18,000 సబ్స్క్రైబర్లు ఉన్నారు. 1400 కంటే ఎక్కువ వీడియోలు పోస్ట్ చేశారు. చివరిసారిగా వీరు శుక్రవారం రాత్రి చివరిసారిగా వారి ఫోటోలను పోస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఆ రిపోర్ట్‌లో నాలుగు బాటిల్స్ ఎక్కువ ఉన్నాయి

**హైదరాబాద్, అక్టోబర్ 27 :** రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్లో ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. రాజ్ పాకాల స్వంత ఇళ్ళు కట్టుకుని గృహప్రవేశం చేసుకున్నారు. కేటీఆర్ ప్రభుత్వంపై ఉధృతంగా ముందుకు వెళ్తున్నారు. టార్గెట్ చేసి రచ్చ చేస్తున్నారు. అసలు కంప్లైంట్ ఇచ్చింది ఎవరు..?వాళ్ళు ఇచ్చిన రిపోర్ట్లో నాలుగు బాటిల్స్ ఎక్కువ ఉన్నాయని తెలిపారు తలసాని శ్రీనివాస్ యాదవ్. ఆబ్కారీ, పోలీసు వాళ్ళు పంచనామా చేసి నాలుగు బాటిల్స్ ఉన్నాయని చెప్పారు. వ్యక్తిని, వ్యక్తి కుటుంబాన్ని టార్గెట్ చేయడం రాజకీయాల్లో పద్ధతి కాదన్నారు. జన్వాడ ఫార్మ్ హౌస్ ఎక్కడ ఉంది రాజ్ పాకాల ఇల్లు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కుట్ర చేయాలనే పోలీసులు సోదాలు అంటున్నారు. కేటీఆర్ బావమరిది కాబట్టి బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు.

# అవును.. కోహ్లితో పోలుస్తూ ట్వీట్ చేశాడనే అతనిపై వేటు



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు 2024-25 సీజన్‌కు సెంట్రల్ కాంట్రాక్టును ప్రకటించింది. 25 మంది ఆటగాళ్లు సెంట్రల్ కాంట్రాక్ట్ పొందారు. అయితే కీలక ప్లేయర్ ఫకర్ జమాన్ కాంట్రాక్టును కోల్పోయాడు. ఎనిమిదేళ్లలో అతనికి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కకపోవడం ఇదే తొలిసారి. దీని గురించి పీసీబీ ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీ ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో స్పందించాడు. బాబర్ అజామ్ను జట్టు నుంచి తప్పించడంపై 'విరాట్ కోహ్లి-భారత్'తో పోలుస్తూ చేసిన ట్వీట్ కారణంగానే ఫకర్ జమ్మాన్ వేటు విధించామని మోహ్సిన్ నఖ్వీ తెలిపాడు. దాంతో పాటు అతని ఫిట్‌నెస్ కూడా ఓ కారణమని పేర్కొన్నాడు. అందుకే సెంట్రల్ కాంట్రాక్ట్‌తో పాటు ఆస్ట్రేలియా, జింబాబ్వే పర్యటనల్లో వన్డే, టీ20 సిరీస్లకు ఫకర్ జమాన్ ఎంపిక కాలేదని అన్నాడు. ఇంగ్లండ్‌తో చివరి రెండు టెస్టులకు పాకిస్థాన్ జట్టులో బాబార్ అజామ్ చోటు కోల్పోయాడు.

అయితే దీని గురించి ఫకర్ జామన్ ట్వీట్ చేశాడు. ''బాబర్ అజామ్ను తొలగించాలన్న సూచనలు వినడం ఆందోళన కలిగిస్తోంది. 2020 నుంచి 2023 మధ్య కాలంలో విరాట్ కోహ్లి 19.33, 28.21, 26.50 సగటుతో ఉన్నప్పటికీ , అతనని భారత్ బెంచ్కు పరిమితం చేయలేదు'' ''మన ప్రీమియర్ బ్యాటర్ బాబర్ అజామ్ను తొలగించాలని నిర్ణయం తీసు కుంటే.. అది జట్టులో ప్రతికూల సందేశాన్ని పంపుతుంది. మన ప్రధాన ఆటగాళ్లను అణగదొక్కడం కంటే, వారిని కాపాడుకోవడంపై దృష్టి సారించాలి'' అని ఫకర్ జమాన్ ట్వీట్ చేశాడు. ఇది తీవ్ర చర్చనీయా ంశంగా మారింది. దీనిపై వివరణ ఇవ్వాలని పాక్ బోరడు ఫకర్కు షోకాజ్ నోటీసులు కూడా పంపింది. అంతేగాక సెంట్రల్ కాంట్రాక్ట్ను రద్దుచేసింది. కాగా, మీడియా సమావేశంలో మోహ్సిన్ నఖ్వీ పాకిస్థాన్ వైట్ బాల్ జట్లకు కొత్త కెప్టెన్ను ప్రకటించాడు. మహ్మద్ రిజ్వాన్ను సారథిగా ఎంపిక చేస్తున్నట్లు వెల్లడించాడు. గత రెండేళ్లలో పాకిస్థాన్ జట్టుకు సారథిగా బాధ్యతలు అందుకున్న నాలుగో వ్యక్తి రిజ్వాన్. 2023 వన్డే వరల్ కప్లో పాకిస్థాన్ ఘోర పరాజయానికి బాధ్యత వహిస్తూ బాబార్ అజామ్ సారథి బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అనంతరం టెస్టులకు షాన్ మసూద్, టీ20లకు షాహిన్ అఫ్రిది జట్టు పగ్గాలు అందుకున్నారు. టెస్టు ఫార్మాట్కు కెప్టెన్‌గా షాన్ మసూద్ కొనసాగుతున్నాడు. కానీ, ఒక్క టీ20 సిరీస్తోనే షాహిన్ అఫ్రిదిని తొలగించారు. తిరిగి బాబర్ అజామ్ను వైట్ బాల్ ఫార్మాట్కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. అయితే టీ20 వరల్ కప్లో పాకిస్థాన్ గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. దీంతో మరోసారి బాబర్ అజామ్ సారథి బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అయితే ఈసారి బాబర్ తన ఆటపై దృష్టిసారించి ఈ నిర్ణయం తీసుకున్నాడని మోహ్సిన్ నఖ్వీ పేర్కొన్నాడు. సెలక్టర్లు జాగ్రత్తగా ఆలోచించి రిజ్వాన్ను కెప్టెన్‌గా నియమించారని తెలిపాడు.

## పాకిస్థాన్‌కు కొత్త కెప్టెన్ వచ్చేశాడు.. రెండేళ్లలో నాలుగో సారథి!

పాకిస్థాన్ వైట్ బాల్ జట్లకు కొత్త కెప్టెన్ వచ్చాడు. వన్డే, టీ20ల జట్టుకు మహ్మద్ రిజ్వాన్ను సారథిగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ప్రకటించింది. వైస్ కెప్టెన్‌గా సల్మాన్ అఘాను నియమించింది. లాహోర్లో మీడియా సమావేశాన్ని నిర్వహించి రిజ్వాన్‌ను కెప్టెన్‌గా పీసీబీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీ ఆదివారం వెల్లడించాడు. గత రెండేళ్లలో పాకిస్థాన్ జట్టుకు సారథిగా బాధ్యతలు అందుకున్న నాలుగో వ్యక్తి మహ్మద్ రిజ్వాన్. 2023 వన్డే వరల్ కప్లో పాకిస్థాన్ ఘోరపరాజయానికి బాధ్యత వహిస్తూ బాబార్ అజామ్ సారథి బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అనంతరం టెస్టులకు షాన్ మసూద్, టీ20లకు షాహిన్ అఫ్రిది జట్టు పగ్గాలు అందుకున్నారు. టెస్టు ఫార్మాట్‌కు కెప్టెన్‌గా షాన్ మసూద్ కొనసాగుతున్నాడు. కానీ, ఒక్క టీ20 సిరీస్తోనే షాహిన్ అఫ్రిదిని తొలగించారు. తిరిగి బాబర్ అజామ్ను వైట్ బాల్ ఫార్మాట్కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. అయితే టీ20 వరల్ కప్లో పాకిస్థాన్ గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. దీంతో మరోసారి బాబర్ అజామ్ సారథి బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అయితే ఈసారి బాబర్ తన ఆటపై దృష్టిసారించి ఈ నిర్ణయం తీసుకున్నాడని మీడియా సమా వేశంలో పీసీబీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీ పేర్కొన్నాడు. సెలక్టర్లు జాగ్రత్తగా ఆలోచించి మహ్మద్ రిజ్వాన్ను కెప్టెన్‌గా నియమించారని మోహ్సిన్ తెలిపాడు. మరోవైపు కెప్టెన్‌గా బాధ్యతలు అందకున్న మహ్మద్ రిజ్వాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ జట్టులో ఇకపై ఒకే గ్రూప్ ఉంటుం దని, అది పాకిస్థాన్ క్రికెట్ టీమ్ గ్రూప్ అని పేర్కొన్నాడు. జట్టుకు తాను రాజుని కాదని, సేవకుడిని అని అన్నాడు. ఆస్ట్రేలియాలో సత్తాచాటడానికి ప్రయత్నిస్తామని తెలిపాడు. గెలుపోటములతో సంబంధం లేకుండా పోరాడటమే పాకిస్థాన్ లక్ష్యమని రిజ్వాన్ అన్నాడు. కాగా, ఇంగ్లండ్తో చివరి రెండు టెస్టులకు జట్టులో చోటు కోల్పోయిన బాబార్ అజామ్, షాహిన్ అఫ్రిది, నసీమ్ షా తిరిగి స్థానం దక్కించుకున్నారు. అయితే ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్లకు ఎంపికైన వాళ్లు జింబాబ్వే పర్యటనలోని వన్డే, టీ20 సిరీస్లకు చోదు దక్కించుకోలేదు.

## బీసీసీఐకి క్షమాపణలు చెప్పిన షమి




క్రికెట్ అభిమానులకు, బీసీసీఐకి టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమి క్షమాపణలు చెప్పాడు. పూర్తి ఫిట్నెస్ సాధించడానికి శ్రమిస్తున్న వీడియోను పోస్ట్ చేసి, దానికి ఎమోషనల్గా తన భావాలను రాసుకొచ్చాడు. అతిత్వరలో తిరిగి రెడ్ బాల్ క్రికెట్‌కు తిరిగొస్తానని భరోసా ఇస్తూ పేర్కొన్నాడు. గాయం కారణంగా కీలకమైన ఆస్ట్రేలియా పర్యటనకు షమి ఎంపికకానీ విషయం తెలిసిందే. అయితే ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీతో షమి తిరిగి అంతర్జాతీయ క్రికెట్లోకి పునరాగమనం చేస్తాడని భావించారంతా. కానీ సిరీస్ ప్రారంభ సమయానికి షమి పూర్తిగా కోలుకోవడంపై సందేహంగా ఉండటంతో షమి లేకుండా 18 మందితో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. అయితే రీఎంట్రీపై అంచనాలను అందుకోకపోవడంతో బీసీసీఐకి, అభిమానులకు షమి సారీ చెప్పినట్లుగా తెలుస్తోంది. ''తీవ్రంగా ప్రయత్నిస్తున్నాను. బౌలింగ్ ఫిట్‌నెస్‌లో రోజురోజుకు మెరుగుపడుతున్నాను. మ్యాచ్కు, దేశవాళీ క్రికెట్‌కు సిద్ధంగా ఉండటానికి కఠోరంగా శ్రమిస్తున్నాను. క్రికెట్ అభిమానులకు, బీసీసీఐకి క్షమాపణలు. అయితే అతిత్వరలో రెడ్ బాల్ క్రికెట్‌కు తిరిగొస్తాను'' అని షమి పేర్కొన్నాడు. 2023 వన్డే వరల్ కప్ అనంతరం చీలమండల గాయంతో షమి జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. పెయిన్ కిల్లర్స్ వాడుతూ వన్డే ప్రపంచకప్ ఆడిన షమి ఆ తర్వాత శస్త్రచికిత్స చేయించుకున్నాడు. అనంతరం ఎన్సీఏలో పునరాగమనం కోసం ప్రయత్నిస్తున్నాడు. అయితే కర్ణాటక, మధ్యప్రదేశ్తో జరిగే రంజీ మ్యాచ్లో షమి బరిలోకి దిగనున్నాడని బెంగాల్ టీమ్ మేనేజ్మెంట్ ఇటీవల పేర్కొంది. నవంబర్ 6 నుంచి కర్ణాటక, నవంబర్ 13 నుంచి మధ్యప్రదేశ్‌తో బెంగాల్ తలపడనుంది. రంజీ మ్యాచ్ ఆడే ఫిట్నెస్ షమి సాధిస్తే ఆస్ట్రేలియా పర్యటన మధ్యలో కూడా షమి ఎంపిక అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. అయిదు టెస్టుల నవంబర్ 22 నుంచి జనవరి 3వరకు జరగనుంది. దీంతో చివరి మూడు టెస్టులకు అయినా షమి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. నవంబర్ 22 నుంచి భారత్-ఆస్ట్రేలియా అయిదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. పెర్త్ వేదికగా తొలి టెస్టు నవంబర్ 22-26 వరకు జరగనుంది. అలాగే అడిలైడ్ వేదికగా పింక్ బాల్ టెస్టు డిసెంబర్ 6-10 వరకు, బ్రిస్బేన్ వేదికగా డిసెంబర్ 14-18 వరకు మూడో టెస్టు, డిసెంబర్ 26-30 వరకు బాక్సింగ్ డే టెస్టు, సిడ్నీ వేదికగా జనవరి 3 నుంచి 7 వరకు ఆఖరి టెస్టు జరగనుంది.

## ఓటమికి వారిద్దరే కారణం కాదు



సొంతగడ్డపై భారత్‌కు ఊహించని పరాభవం. పుష్కర కాలం తర్వాత టెస్టు సిరీస్ను కోల్పోయింది. స్వదేశంలో వరుసగా 18 సిరీస్లు గెలిచిన టీమిండియా జైత్రయాత్రకు తెరపడింది. పుణె టెస్టులో న్యూజి లాండ్ చేతిలో 113 పరుగుల తేడాతో ఓటమిపాలై మూడు టెస్టుల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండ గానే చేజార్చుకుంది. అయితే 2012 తర్వాత సొంతగడ్డపై టెస్టు సిరీస్ కోల్పోవడంపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడాడు. ఈ ఓటమికి ప్రధాన స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా కారణంగా భావించలేమని పేర్కొన్నాడు. వాళ్లపై నెలకొన్న భారీ అంచనాలతో ప్రతిసారి టెస్టు మ్యాచ్ గెలిపిస్తారని ఆశిస్తామని, కానీ ఓటమికి బాధ్యత వారిద్దరిదే కాదని తెలిపాడు. బెంగళూరు వేదికగా జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో అశ్విన్ 16 ఓవర్లలో 94 పరుగులు ఇచ్చాడు. కనీసం 10 ఓవర్లు బౌలింగ్ చేసిన టెస్టు ఇన్నింగ్స్‌లో ఎకానమీ రేటు పరంగా అశ్విన్కు ఇదే అత్యంత పేలవమైన రికార్డు. పుణె టెస్టులోనూ కివీస్ సెకండ్ ఇన్నింగ్స్‌లో దాదాపు నాలుగు ఎకానమీతో బౌలింగ్ చేశాడు. రెండో టెస్టులో తన అయిదో బంతికే న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్ను అశ్విన్ ఔట్ చేశాడు. కానీ ఆ తర్వాత అదే జోరును ప్రదర్శించలేకపోయాడు. మరోవైపు న్యూజిలాండ్ బ్యాటర్ల ఎదురుదాడికి జడేజా వద్ద సమాధానం లేకపోయింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసినప్పటికీ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్లు సాధించలేకపోయాడు. మొత్తంగా 37.4 ఓవర్లు వేసి ప్రత్యర్థిపై పైచేయి సాధించలేకపోయాడు. మరోవైపు లెఫ్టార్మ్ ఫింగర్ స్పిన్నర్ మిచెల్ శాంట్నర్ మాత్రం 157 పరుగులిచ్చి 13 వికెట్లు పడగొట్టాడు. ''వారిద్దరిపై చాలా అంచనాలు ఉన్నాయి. ప్రతి మ్యాచ్లో వాళ్లు వికెట్లు, పరుగులు సాధిస్తారని ఆశిస్తాం. టెస్టులు గెలిపిస్తారని భావిస్తాం. అయితే ఇది సరైంది కాదు. టెస్టుల్లో విజయాలు సాధించడంలో అందరిపై బాధ్యత ఉంది. కేవలం వారిద్దరిపైనే కాదు. వాళ్లు నెలకొల్పిన ప్రమాణాల పరంగా వారిద్దరు సత్తాచాటలేకపోయారు. సొంతగడ్డపై 18 టెస్టు సిరీస్ వరుస విజయాల్లో వారిద్దరిది ప్రధాన పాత్ర. అయితే కొన్నిసార్లు బ్యాడ్ గేమ్స్ కూడా ఎదురవుతాయి. ప్రతీసారి వికెట్లు, పరుగులు సాధించలేరు''. ''బ్యాటింగ్‌లో సమష్టిగా సత్తా చాటడం ఎంత ముఖ్యమో, బౌలింగ్ యూనిట్లోనూ అంతే. అశ్విన్ రాణించలేకపోతే జడేజా సత్తా చాటాలి. లేదా సుందర్, కుల్దీప్, అక్షర్.. ఇలా ఎవరో ఒకరు సత్తా చాటాలి. ఇక వాషింగ్టన్ సుందర్ ప్రదర్శన పట్ల ఎంతో గర్వపడుతున్నాం, సంతోషిస్తున్నాం. అతను బాగా బౌలింగ్ చేశాడు'' అని రోహిత్ శర్మ పేర్కొన్నాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు తీసిన సుందర్, రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టాడు.

## గేమ్ ఛేంజర్ కౌంట్ డౌన్ షురూ..




గ్లోబల్ స్టార్ రాంచరణ్ అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నా డు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు సుందరి అంజలి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇక టీజర్ ఎప్పుడెప్పుడా అని వెయిట్ చేస్తున్న అభిమానుల కోసం కౌంట్ డౌన్ షురూ అంటూ ఆసక్తికర పోస్టర్ ఒకటి విడుదల చేశారు మేకర్స్. 75 రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా పేలుడు శక్తి ఆవిష్కృతం కాబోతుంది. గేమ్ ఛేంజర్ టీజర్ బాణసంచా త్వరలో.. అంటూ సూట్లో ఉన్న రాంచరణ్ కుర్చీపై కూర్చుండగా.. రౌడ్ గ్యాంగ్ అతడివైపు దూసుకొస్తున్నారు. ఇప్పుడీ పోస్టర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తూ క్యూరియాసిటీ అమాంతం పెంచేస్తుంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే జరగండి జరగండి, రా మచ్చా మచ్చా సాంగ్స్ లాంచ్ చేయగా నెట్టింట మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాయి. గేమ్ ఛేంజర్ చిత్రాన్ని 2025 జనవరి 10న విడుదల చేయనున్నారు.

## పవన్ కళ్యాణ్ మూర్ఖంగా రాజకీయాలు చేస్తున్నాడు



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశాడు నటుడు ప్రకాశ్ రాజ్. పవన్ కళ్యాణ్ మూర్ఖంగా రాజకీయాలు చేస్తున్నాడు అంటూ మండిపడ్డాడు. తిరుమల లడ్డూ విషయంలో ప్రజలను మతపరంగా పవన్ కళ్యాణ్ రెచ్చగొడుతున్నడంటూ ప్రకాశ్ రాజ్ స్పందించిన విషయం తెలిసిందే. దీంతో వీరిద్దరి మధ్య కొన్నిరోజులు మాటల యుద్ధం నడిచింది. ఇప్పుడు తాజాగా మరోసారి పవ్వ ప్రకాశ్ రాజ్ విరుచుకుపడ్డాడు. పవన్ కళ్యాణ్ అంటే మీకు ఎందుకు అంతా కోపం అని రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. పవన్ కళ్యాణ్ మూర్ఖంగా రాజకీయాలు చేస్తున్నాడు. విధ్వంస రాజకీయాలు చేస్తున్నాడు అది నాకు నచ్చట్లే అదే చెబుతున్నాను. ప్రజలు అతడిని ఎన్ను కున్నది మతపరంగా విడదీసి విధ్వంస రాజకీయాలు చేయడానికి కాదు కదా. వీటిని ప్రశ్నించేవారు ఒకరు ఉండాలి కదా. అదే నేను చేస్తున్నాను. సింపుల్‌గా చెప్పాలి అంటే ఆయోధ్యలో ఓడిపోయారు. మన ఊరు కొండ ఎక్కడానికి వచ్చారు మనం చూసుకోవాలి అంతే.

## ఆ విషయంలో కార్తీని చూస్తే నాకు అసూయ కలుగుతుంది



తమిళ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోంది. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ 3డీ ఫార్మాట్లో సందడి చేయనుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి కంగువ గ్లింప్స్‌తో పాటు పోస్టర్లు విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఈ సినిమాను నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ప్రమోషన్స్‌లో భాగంగా బిగ్ బాస్ తెలుగు సీజన్ 8లో శనివారం ఎపిసోడ్లో నాగార్జునతో కలిసి పాల్గొన్నాడు. అయితే ఈ షోలో సూర్యను చూసి ఇంత చక్కగా మాట్లాడుతున్నావు తెలుగు అని అనగా.. సూర్య మాట్లాడుతూ.. సర్ నాకు కొంచెం మాత్రమే వచ్చు. నేను పూర్తిగా మాట్లాడలేను. ఈ విషయంలో నాకు కార్తీని చూస్తే నిజంగా ఈర్ష్య, అసూయ కలుగుతుంది. వాడు ఎంత మంచిగా తెలుగు మాట్లాడుతాడు అని. అతడు తమిళనాడులో ఉన్నవారితో కూడా తెలుగులో మాట్లాడుతాడు. తెలుగులో పాటలు కూడా పాడతాడు. అతడికి సినిమా అంటే ప్రాణం అంటూ సూర్య చెప్పుకొచ్చాడు.

## 'డ్యూయెట్' నుంచి రితికా నాయక్ ఫస్ట్ లుక్ రిలీజ్




టాలీవుడ్ యువ హీరో ఆనంద్ దేవరకొండ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. రౌడి బాయ్ విజయ్ దేవరకొండ తమ్ముడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన తక్కువ సినిమాలతోనే హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నాడు. ఇక గతేడాది బేబి సినిమాతో బ్లాక్ బస్టర్ కూడా ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఈ కుర్ర హీరో నటిస్తున్న తాజా చిత్రం 'డ్యూయెట్'. ఈ సినిమాలో కథానాయికగా రితిక నాయక్ నటిస్తోంది. నిన్న రితికా నాయక్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి ఆమెకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మూవీలో రితికా ఇషా అనే పాత్రలో నటించనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ పోస్టర్‌లో పెళ్లి కూతురు గెటప్‌లోరితికా ఉండగా.. బీచ్ పక్కన కుర్చుని సిగరెట్ తాగుతూ కనిపిస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటో వైరల్‌గా మారింది.

## సావిత్రి స్ఫూర్తితో సత్యభామ పాత్ర..



టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ క. సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్‌డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియాతో చిట్ చాట్ చేసింది నయన్ సారిక. క విశేషాల గురించి నయన్ సారిక మాట్లాడుతూ.. సినిమాకు యూనివర్సల్ థీమ్ ఉంది. అందుకే కిరణ్ అబ్బవరం పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ కథ ప్రతి ఒక్కరికీ దగ్గరగా ఉంటుంది. ఈ చిత్రంలో సాంస్కృతిక సరిహద్దులను అధిగమించే అంశాలున్నాయి. క ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలని మేమంతా ఆకాంక్షిస్తున్నాం. ఈ చిత్రంలో నేను సత్యభామ పాత్రలో నటిస్తున్నా. సావిత్రి లుక్‌ను స్ఫూర్తిగా సాగుతుంది. అందుకే నేను సావిత్రిని పోలి ఉన్నానని హీరో అన్నాడంటూ చెప్పుకొచ్చింది.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, **EDITOR: VUPPARI RAMESH KUMAR**. **RNI Reg No.TELTEL/2016/72952.**